ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543
ఉదయం

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone: 4343

సంపుటి 9 : సంచిక 63 | విజయవాడ, సెప్టెంబరు 3, 1968 మంగళవారం | పేజీలు 6: 12 పైసలు

చందా రేట్లు

| | పోస్టు ద్వారా | పోస్టు ద్వారా |
|---|---|---|
| | ఉ.పై. | ఉ.పై. |
| ఒక మాసానికి | 3-75 | 5-00 |
| మూడు మాసాలకు | 11-25 | 15-00 |
| ఆరు మాసాలకు | 22-50 | 30-00 |
| సంవత్సరానికి | 45-00 | 60-00 |

వర్తమానేవన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2.

కాఫీని ప్రేమించేవారికి ఒక వర్తమానం
సిరిటోన్
ఇప్పుడు మనోహరమైన కాఫీతో కూడ లభిస్తున్నది!
ఈ ఉత్తమ ఆహార పానీయం మీలోకి ఉత్తేజం గుణాలను తెలు సిరిటోన్ (కాఫీ) వంటకీయాన్ని
సిరిటోన్ పుష్కలమైన కోకోతో కూడ లభిస్తున్నది.

# దేశం ఆర్థిక స్థితిగతులపై దుర్భిక్షం ప్రభావం

## సెప్టెంబర్‌లో వర్షాలు బాగా కురిసి, పంటలు పండితే ధరలు తగ్గగలవని ఆశాభావం

### 1969 జనవరి నాటికి చతుర్థ ప్రణాళిక తుది ముసాయిదా సిద్ధం కాగలదని డాక్టర్ గాడ్గిల్ ప్రకటన

### సోవియెట్ యూనియన్‌తో త్వరలో ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుని చర్చలు

మద్రాసు, సెప్టెంబర్ 2—

చతుర్థ ప్రణాళిక తుది ముసాయిదా 1969 జనవరినాటికి సిద్ధం కాగలదని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి ఆర్. గాడ్గిల్ నే డిక్కడ ప్రకటించారు.

జనవరి రెండవ అర్ధభాగంలో జాతీయ అభివృద్ధి మండలి ప్రణాళిక ముసాయిదాను పరిశీలించగలదనికూడా ఆయన సూచించారు.

డాక్టర్ గాడ్గిల్ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, చతుర్థ ప్రణాళికలో ప్రయివేట్, పబ్లిక్ రంగాల పెట్టుబడులు ఏ మేరకు వుండగలవో తాను ప్రస్తుతం చెప్పజాలనని, సాధన సంపత్తి విషయమై ఇంకా పరిశీలన కొనసాగుతూ వుండడమే అందుకు కారణమని తెలిపారు.

చతుర్థ ప్రణాళిక ముసాయిదాను సిద్ధం చేసే కార్యక్రమం సంతృప్తికరంగా కొనసాగుతున్నదని డాక్టర్ గాడ్గిల్ అన్నారు.

వివిధ పరిశీలక బృందాల కృషి ఫలితాలు ప్రస్తుత మాసంలోనే వెలువడగలవని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఆర్థికపు వనర్ల పరిశీలక బృందం నివేదిక ఇవి వరకే కమిషన్‌కు అందినదని ఆయన అన్నారు.

సెప్టెంబర్ 15 వ తేదీ నాటికి తమ ప్రణాళికలకు సంబంధించిన స్థూలమైన ప్రతిపాదనలను అందజేయవలసిందిగా రాష్ట్రాలను కమిషన్ కోరినట్టు ఆయన వెల్లడించారు.

1969-70 వ సంవత్సరానికి విధుల వంపిణీ విషయమై ఫైనాన్స్ కమిషన్ తాత్కాలిక నివేదిక కూడా ఈ నెల ఆఖరు నాటికి లభ్యం కాగలదని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

రాష్ట్రాలకు, కేంద్రాలకు వున్న ఆర్థికపు వనర్లు ఏమో, వాటిని ఏ విధంగా వంపిణీ చేయవచ్చునో అన్న అంశాలపై దృఢాభిప్రాయాలు వ్యక్తం కాగలవని ఆయన పేర్కొన్నారు.

అక్టోబర్ 15వ తేదీ నుంచి ప్లానింగ్ కమిషన్ ముఖ్యమంత్రులతో చర్చలు జరపగలదని. 1969-70 వార్షిక ప్రణాళిక గురించి మాత్రమే కాక, 1969-74 ప్రణాళిక స్థూలరూపాన్ని గురించి కూడా సంప్రతింపులు జరగగలవని డాక్టర్ గాడ్గిల్ చెప్పారు.

సెప్టెంబర్ 13 వ తేదీన ముఖ్యమంత్రుల కమిటీతో కూడా కమిషన్ సమావేశం జరపగలదని, కేంద్ర సహాయం పంపిణీ విషయంలో వివిధ రాష్ట్రాలకు ప్రత్యేక ప్రాధాన్యమివ్వడానికివీలుగాముఖ్యమంత్రుల సమావేశం అమోదించిన సూత్రాల ప్రాతిపదికపై కమిషన్ రూపొందించిన ప్రకటన దర్పకు రాగలదని ఆయన అన్నారు.

#### ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్షపరిస్థితి

ఆంధ్రప్రదేశ్ మైసూరులలో దుర్భిక్ష స్థితివల్ల కొన్ని ఉత్తరాది రాష్ట్రాలలో వచ్చిన వరదలవల్ల దేశ ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ పోకడలు తలమెత్తగలవా అని ప్రశ్నించగా, సెప్టెంబర్‌లో పడగల వర్షాల పరిస్థితి పై ఆధారపడి వుంటుందని, సెప్టెంబరులో వర్షాలు బాగా కురిస్తే పరిస్థితి మారగలదని డాక్టర్ గాడ్గిల్ చెప్పారు.

1967 అక్టోబర్ నుంచి 1968 జూలై వరకు ధరల ప్రమాణాలు "సంతృప్తికరంగా" వున్నాయని, కాని ఇటీవల కొన్ని వారాలుగా ధరలలో పెరుగుదల కనిపిస్తున్నదని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు చెప్పారు.

సెప్టెంబర్‌లో వర్షాలు బాగా కురిసి, విరుటివలె పంటలు పండిన పక్షంలో ధరలు తగ్గిపోగలవన్న ఆశాభావాన్ని డాక్టర్ గాడ్గిల్ వ్యక్తంచేశారు.

#### డాక్టర్ గాడిల్ రష్యా పర్యటన

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్ ఈనెల ఆఖరున రష్యాను సందర్శించినప్పుడు ఇండియా చతుర్థ ప్రణాళిక గురించి సోవియెట్ ప్రభుత్వంతో చర్చలు జరుపుతారు.

తూర్పు యూరపియన్ దేశాలలో సోవియెట్ యూనియన్ నుంచి ఇండియాకు అధిక సహాయం లభిస్తున్నదని, ఉభయ దేశాల మధ్య వాణిజ్యం కూడా విశేషంగా కొనసాగుతున్నదని డాక్టర్ గాడ్గిల్ ఇక్కడ విలేకరులకు చెప్పారు.

ఇండియానుంచి రష్యా కొనుగోలు చేయగల వస్తువుల గురించి, ఇండియాకు రష్యా సరఫరా చేయగల వస్తువుల గురించి తాను చర్చలు జరపగలనని ఆయన అన్నారు. ఇండియా ప్రణాళికను రూపొందించడానికి ఈ సమాచారం తోడ్పడగలదని ఆయన వివరించారు.

### లోకంతీరు

"లారీలోని బియ్యం బస్తాలు కావు కరువు ప్రాంతాల్లో పర్యటించడానికి మంత్రులు వస్తున్నారట వాళ్ళకి వెళ్ళిన చోటల్లా వెయ్యటానికి పువ్వుల దండలు దొరకవని, బెజవాడ నుంచి తెప్పిస్తున్నారు"

### గత 60 సంవత్సరాలలో కనీవినీ ఎరుగని దుర్భిక్షం

#### ఈఏడాది రైతాంగానికి 400 కోట్లమేరకు నష్టం సంభవమని రెవిన్యూమంత్రి ప్రకటన

#### పేదలకు తోడ్పడ్డానికి ఉద్యోగులు, ధనికులు ముందుకు రావాలని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 2—

అరవై సంవత్సరాల ఈ మధ్య కాలంలో కనీవినీ ఎరుగని అనావృష్టి, కాటకం రాష్ట్రాన్ని ఈనాడు బాధిస్తున్నదని. ఉద్యోగులు, ధనికులు "దరిద్రనారాయణుని" సేవకు కంకణం కట్టుకుని ముందుకు రావాలని రెవిన్యూ మంత్రి శ్రీ వి బి రాజు నేడు విజ్ఞప్తి చేశారు

దాదాపు 25 కోట్ల రూపాయల విలువ చేసే పంటలు నష్టపోయిన హైదరాబాద్ జిల్లాలో కొన్నిప్రాంతాలను శ్రీ రాజు నేడు సందర్శించారు.

బీటలువారి ఎండిపోయిన వరిమళ్ళు, వర్షంలేక మాడిపోయిన మెట్ట పొలాలు, పిందెలేక ఎండిపోయిన చెరువులు, బావులు రెవిన్యూ మంత్రిచూసి బ్రతుకుతోపం అల్లాడుతున్న ప్రజల దీనావస్థను విచారించారు.

పరిస్థితి చేయిదాటిందని దొంగ మార్కెట్టులో ఆహారధాన్యాలు అమ్ముకొడానికి ప్రయత్నించే సంఘ విద్రోహులకు పోలీసులతో నిమిత్తం లేకుండానే ప్రజలే బుద్ధిచెప్పగలరని ఆయన హెచ్చరించారు.

హయత్‌నగర్ పంచాయతీ సమితి ప్రాంతంలోని కొన్ని గ్రామాలను కూడా శ్రీ వి.బి. రాజు సందర్శించారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ భోజిరెడ్డి, హయత్‌నగర్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ప్రభాకరరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ రామణకుమార్, జాయింట్ కలెక్టర్ శ్రీ చక్రవర్తి, సబ్ కలెక్టర్ టి.ఆర్ ప్రసాద్ వ్యవసాయ శాఖ కూడా రెవిన్యూ మంత్రితోపాటు పర్యటించారు.

వందలాది ప్రజలు గ్రామ్‌గామాన కరవుపనుల నిమిత్తం, సరఫరాలకు ఆహారధాన్యాల సరఫరా నిమిత్తం రెవిన్యూ మంత్రికి,జిల్లాఅధికారులకు విజ్ఞాపనపత్రాలు సమర్పించారు.

మురికి బియ్యం కూడా కిలో రూపాయి నలభై పైసలు పెడితేనేగాని దొరకడంలేదని. కిలో తొన్నూటి రూపాయి రెండు పైసలకి నేనేగాని దొరకడంలేదని రెవిన్యూ మంత్రికి ప్రజలు విన్నవించుకున్నారు.

దేవరయాలలో మొక్కి మంత్రులకు మహాత్మర్లు ఇచ్చుకొన్నంత మాత్రాన సరిపోదు. ఎవరి కాళ్లమీదవారు నిలబడాలి. మీద బీదవారికి సహాయం చేయడానికి ఎక్కడికక్కడ ధనవంతులు ముందుకు రావాలి. సేవాభావంతో అధికారులు పనిచేయాలి. దరిద్రనారాయణులమధ్య వాళ్ళ గొడవ పట్టించుకోకుండా సుఖపడగల మనకోసం పొరపాటు" అని రెవిన్యూ మంత్రి హెచ్చరించారు.

ఈ సంవత్సరం అనావృష్టి మూలంగా వాదాపు వాటు వందల కోట్ల రూపాయల

(మిగతా 3వ పేజీలో)

### రావు బీరేంద్రసింగ్ పిటిషన్ సుప్రీం కోర్టుచే త్రోసివేత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2— పంజాబ్, హరియానా హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా అప్పీలు చేసుకొనడానికి ప్రత్యేక అనుమతిని మంజూరుచేయాలని కోరుతూ హరియానా మాజీ ముఖ్యమంత్రి రావు బీరేంద్ర సింగ్ దాఖలు చేసుకున్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు నేడు త్రోసివుచ్చింది.

హరియానా అసెంబ్లీని రద్దుచేసి రాష్ట్రంలో ప్రెసిడెంట్ పాలన విధిస్తూ గతంలో రాష్ట్రపతి జారీచేసిన ప్రకటనను శ్రీ బీరేంద్రసింగ్ హైకోర్టులో సవాల్ చేశారు.

కాంగ్రెసు పార్టీ ప్రోద్బలంతో రాష్ట్రంలో ప్రెసిడెంట్ పాలనను విధించడం జరిగిందని. రాష్ట్రప్రభుత్వం పాలనను చేపట్టవలసిందిగా రాష్ట్రపతి హరియానా గవర్నర్ చేత కాంగ్రెసు పార్టీ సిఫారసు చేయించినదని శ్రీ సింగ్ ఆరోపించారు. రాష్ట్రపతి గైకొన్న దర్యాప్తు కోర్టులో సవాల్ చేయరాదన్న అంశంపై అప్పీలు పిటిషన్‌ను హైకోర్టు త్రోసిపుచ్చింది.

హైకోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా తిరిగి సుప్రీం కోర్టుకు అప్పీలు చేయాలని శ్రీబీరేంద్రసింగ్ సంకల్పించారు. అయితే ఆయన సుప్రీంకోర్టు ఆ పిటిషన్‌ను త్రోసివుచ్చింది.



ఇరవై అయిదేళ్ళ క్రిందట ఆగస్టు 27 వ తేదీన సింగపూర్‌లో ఆజాద్‌హింద్ ప్రభుత్వం ఏర్పడింది దాని రజతోత్సవ సందర్భంగా ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఢిల్లీలో మొన్న నేతాజీ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

### ఆస్ట్రేలియా హైకమిషనర్ విజయవాడ ఆగమనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 2 — ఇండియాలో ఆస్ట్రేలియా హైకమిషనర్, నేపాల్‌లో రాయబారి అయిన సర్ ఆర్థర్ టాంగే నేడు హైదరాబాద్ నుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు.

అయిదారోజుల ఇండియాలోని ఆస్ట్రేలియా సమాచారశాఖ అధికారి శ్రీ కాంజీ. ధారీ సిటిపాలిటీలోని చీఫ్ ఇంజనీర్ శ్రీ పి. టి. పుల్లారెడ్డికూడా వచ్చారు.

గన్నవరం విమానాశ్రయంవద్ద కేంద్ర జల విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాసాని వెంకటరత్నం, శాసనసభ్యులు శ్రీ టి. వి. ఎస్, చలపతిరావు, శ్రీ అక్కినేని భాస్కరరావు, శ్రీమతి ముసునూరి కస్తూరిదేవి, డాక్టర్ రాయుడు మున్నగు అధికార, అనధికారప్రముఖులు వారికి స్వాగతం చెప్పారు.

ఈ సాయంత్రం వారు విజయవాడలోని గాంధి కొండను సందర్శించారు.

అనంతరం నాగార్జునసాగర్ డాంను చూడడానికి వెళ్లారు.

### ఘోరమైన ఇరాన్ భూకంపంలో మృతుల సంఖ్య 14 వేలకు పెరుగుదల

#### ఈశాన్య ప్రాంతంలో తిరిగి భూప్రకంపనలు: లక్షమందిపైగా ప్రజలకు నిరాశ్రయం

టెహరాన్, సెప్టెంబర్ 2—

ఇరాన్‌లో సంభవించిన ఘోరమైన భూకంపంలో 14,000 మంది పైగా మరణించినట్టు నేడు అనధికార అంచనాలను బట్టి తెలియవచ్చింది.

ఇరాన్ ఈశాన్యపు ప్రాంతంలో తిరిగి భూప్రకంపనాలు సంభవించినట్టు ఇక్కడికి వార్తలు అందాయి.

ఈ విపత్తు ఎంత భయానకమైనదో రోజురోజుకు పెరుగుతున్నమృతులసంఖ్యను బట్టి తెలుస్తున్నది.

రెండురోజుల క్రితం మొట్టమొదటగా వచ్చిన భూకంపానికి ప్రధాన కేంద్రంగా వున్న కాష్హా ప్రాంతంలో 4,500 మంది పైగా మరణించినట్టు ఇరాన్ రెడ్ క్రాస్ సంస్థ ప్రకటించినది.

మొత్తం 8,222 మంది మరణించినట్టు నేటి ఉదయం అధికారులు ప్రకటించారు.

భూకంప పీడిత ప్రాంతాలలో పర్యటించిన పత్రికా ప్రతినిధుల బృందంవారి అంచనాల ప్రకారం 14,000 మంది పైగా మరణించినట్టు తెలుస్తున్నది.

ఒకసారి పెద్దదెబ్బతిన్న గోనాబాద్ పట్టణంలో, దాని పరిసరప్రాంతాలలో నిన్న రాత్రి తిరిగి భూప్రకంపనాలు సంభవించినట్టు వార్తలు చేరాయి. ఈకొత్తభూప్రకంపనాలు ఆ ప్రాంతాన్ని పూర్తిగా నేలమట్టం చేశాయి.

ప్రధాని అమీర్ అబ్బాస్ హోవేదా, మరి నలుగురు మంత్రులు నిన్న రాత్రల్లా గోనాబాద్‌లో భూకంప బాధితుల సరసనే వుండి, వారి దుఃఖాన్ని ఉపశమింపజేస్తూ, సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

తర్వాత వారు నేటి ఉదయం బయలుదేరి శనివారంనాడు సంభవించిన మొదటి భూకంపానికి ప్రధాన కేంద్రమైవుండి పెద్దదెబ్బ తగులగా 4,500 మందిపైగా మరణించిన కాష్హాపట్టణ ప్రాంతానికి వెళ్ళారు.

ఈ పట్టణం నిన్న కూడా తిరిగి భూకంపానికి గురైనది.

భూకంపంవల్ల అపారనష్టం వాటిల్లిన పెక్కు పట్టణాలలో, గ్రామాలలో శిథిలాల మధ్య చిక్కుకుని వున్నవారికోసం రక్షణాదికారులు తమ అన్వేషణ కృషిని కొనసాగిస్తూనే వున్నారు.

పేనలు, పోలీసుదళాల సమేతంగా రక్షణ బృందాలు భూకంపానికి లోనైదారి దొంకాలేని ప్రదేశాలకు వెళ్ళి, రక్షణ చర్యలు నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నాయి. వారి నుంచి వార్తలు అందినప్పుడు మృతుల సంఖ్య ఇంకా పెరగగలదని భావిస్తున్నారు.

ఒక లక్షమందిపైగా ప్రజలు నిరాశ్రయులైనట్టు, వారు పర్వత ప్రాంతాలలో ఎన్నో ఇక్కట్లకు లోనౌతున్నట్టు తెలుస్తున్నది.

భూకంప పీడితమైన ఈశాన్యపు ఇరాన్ ప్రాంతానికి నేడు అత్యవసర సహాయాన్ని మరింతగా అందజేశారు.

కనీసం నూరు పట్టణాలు, గ్రామాలు నేలమట్టమై వుంటాయని భావిస్తున్నారు. ఈశాన్యపు ఇరాన్ ప్రాంతంలో సరిగా

(మిగతా 3 వ పేజీలో)

### మధ్యప్రదేశ్ కాంగ్రెసు పార్టీ బలం పెరుగుదల

#### కొత్తగా మాజీ మంత్రితో సహా ముగురు సభ్యుల చేరిక

రాయపూరు, సెప్టెంబరు 2— మధ్యప్రదేశ్ మాజీ గిరిజన సంక్షేమ మంత్రి శ్రీ భానుప్రతాప్ సింగ్ (జనసంఘం)తాను కాంగ్రెసులో చేరినట్టు నేడు ప్రకటించారు.

తనతోపాటు మరి ఇద్దరు శాసన సభ్యులు శ్రీ శంకర్ సింగ్, (జనసంఘం). శ్రీ కేదార్‌నాథ్‌పాండు (ఇండిపెండెంట్) కూడా కాంగ్రెసులో ప్రవేశించినట్టు ఆయన వెల్లడించారు.

కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ నాయకుడు శ్రీ శ్యామ్‌చరణ్‌శుక్లా సంయుక్త విధాయక్ దళ్ నుంచి వీరిపోయిన ముగురు సభ్యులను కాంగ్రెసు అసెంబ్లీ పార్టీలో తాత్కాలికంగా చేర్చుకున్నట్టు ప్రకటించారు.

### దుర్భిక్ష ప్రాంతాలలో ప్రజానీకం అగచాట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 2— నేడు రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న తీవ్ర క్షామ పరిస్థితి మధ్య వేగిపోతున్న ప్రజానీకం, వారి క్షేమంపట్ల ఇంతకాలం ప్రభుత్వం ఉదాసీనత వహించినవి. వారిలో పెల్లుబుకుతున్న ఆక్రోశం, రెవిన్యూ మంత్రి హైదరాబాద్ జిల్లా గ్రామంలో పర్యటించిన సందర్భంలో అనేకచోట్ల వ్యక్తమైనవి. యదార్థ స్థితిని కనుగొనడానికి రెవిన్యూ మంత్రి సామాన్య మానవులతో కలిసిపోయి పరిస్థితులు విచారించడం ప్రారంభించారు.

ఈ పర్యటన సందర్భంలో ఒక చొకడిపో యజమానిని పిలిచి రెవిన్యూ మంత్రి ఈ విధంగా ప్రశ్నించారు. "ప్రజలంతా వున్నారు, వాళ్ళముందు చెప్పు, బియ్యం ఎంతకు అమ్ముతున్నావో చెప్పు!"

సమాధానం : సన్నబియ్యం కిలో నూటయాభై పైసలు,ముతక బియ్యం నూటఇరవై పైసలు, తెల్ల తొన్నులు తొంభై అయిదు పైసలు.

ప్రజలలో నుంచి ఒకరు లేచి "కాదు. కాదు, ఇంకా ఎక్కువకే అమ్ముతున్నాడయన" అని అన్నారు.

మరొక గ్రామంలో ప్రజల మధ్యనుంచి ఒక వ్యక్తి ముందుకు తోసుకొనివచ్చి "ఈ పట్వారీ (కరణం) తన పొలాలకోసం చెరువుకు గండి కొట్టాడు. ఎందరితో చెప్పినా ఎవరూ పట్టించుకోలేదు" అని చెప్పాడు.

ఆడవాళ్ళ దగ్గరకు రెవిన్యూ మంత్రివెళ్ళి "మీకెంత కూలీ దొరుకుతుంది" అని అడగగా" ఆరణా (అర్ధరూపాయి) బారణా (ముప్పావలా) అని సమాధానమిచ్చారు.

మంత్రిగారు వస్తున్న సందర్భంగా ఏర్పాటైన దర్బు మేళంలో ఒకడు ముందుకు వచ్చి" ఆ ఎక్కడిస్తున్నారు. ఆరణా, మాలోళ్ళనుని ఇంకా తక్కువ ఇస్తున్నారు దొరా! నిజం. నీ కాళ్ళు మొక్కుతా" అని చెప్పారు.

మరొక వ్యక్తి "ఇప్పుడు బియ్యం కిలో రూపాయిన్నర అమ్ముతున్నారు. ఇంకాపేపుంటే మీముందే రెండు రూపాయలు అని అమ్ముతారు. మీరేం చేయగలరు ? నిజమే, నిద్రపోతున్నది ప్రభుత్వం" అన్నారు.

మరొకరు:—పాపం ఆవేశపడుతున్నారు. మొదటి వ్యక్తి :—ఆవేశం కాక మరేమిటి, కడుపు మండిపోతున్నది"

### కోయినా నగర్‌లో భూప్రకంపనాలు

బొంబాయి, సెప్టెంబర్ 2— ఆగస్టు 31 నుంచి కొయినా నగర్ ప్రాంతంలో కనీసం అయిదుసార్లు భూప్రకంపనాలు సంభవించినట్టు, అందులో ఒకటి మాత్రం తీవ్ర స్థాయిలో వుండగా మిగతా నాలుగుమాత్రం తక్కువ స్థాయిలో వచ్చాయి.

ఈ కంపనాల వలన ఆస్తి నష్టంగానీ ప్రాణ నష్టంగాని వాటిల్లిన వార్త రాలేదు.

కోయినా నగర్ ప్రాంతంలోని ప్రజలు ప్రతిరోజు భూకంపనాలను అనుభవిస్తునే వున్నారు. కొన్ని అసలు నమోదు కాకుండానే పోతున్నాయి.

### వర్షాలు లేకపోయినా మొలకెత్తే విత్తనాలు

#### పరిశోధన చేయవలసిందిగా శాస్త్రజ్ఞులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 2—

తీవ్ర వర్షాభావ పరిస్థితులలో సైతం మొలకెత్తగల విత్తనాలకు జీవోత్పత్తి శాస్త్రంలో అవకాశం ఏమైనా వున్నదేమో పరిశోధించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శాస్త్రజ్ఞులను కోరారు.

స్వర్ణోత్సవాలలో ఒక అంశంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన"నేటి కాలంలో జీవోత్పత్తి శాస్త్రం పాత్ర" అనే గోష్ఠిని ముఖ్యమంత్రి ప్రారంభిస్తూ అలా అన్నారు.

ఈ సదస్సుకు పశ్చిమ జర్మనీ, స్వీడన్, అమెరికా దేశాల నుంచి 12 మంది శాస్త్రజ్ఞులతో సహా మూడు వందల మంది ప్రతినిధులు హాజరయారు.

సమాజానికి నూతనంగా ఏర్పడుతున్న సవాళ్ళను ఎదుర్కొనేందుకు, మానవజాతి పదిలంగా వుండాలనే దృష్టితోను ఈ సదస్సులో చర్చలు జరగాలని ఆయన కోరారు.

జనాభా సమస్య పెరుగుదలను తగ్గించడానికి దేశంలో జరుగుతున్న ప్రయత్నాలను ప్రస్తావిస్తూ దేశంలో జనన సంఖ్య తరుగుదల అన్నది నిదానంగా తగినదికాదని, అసలు తగ్గకపోవడం విషాదకరం కాగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

అవయవాల మార్పిడిలో జీవోత్పత్తి సంబంధమైన "శస్త్ర చికిత్స" సాధ్యమా అన్న ప్రశ్నపై ఈ సదస్సులో చర్చ జరగగలదని తాను విశ్వసిస్తున్నట్టు ముఖ్యమంత్రి అన్నారు.

స్టాక్‌హోం జనిటిక్స్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ప్రొఫెసర్ కె. ల్యునింగ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ ఇంతవరకు విరక్తం చేయబడిన ప్రాథమిక సమస్యలపై కృషి చేయడమే జీవోత్పత్తి శాస్త్రం లక్ష్యమని అన్నారు.

వ్యాధి నివారణ శాస్త్రంలో వినిట్స్‌కు అ పాంపైన స్థానం వున్నదని, పలు సందర్భాలలో వ్యాధులు పెరిగే అవకాశాలను ఊహించవచ్చునని వాటిని అరికట్టడానికి నిరోధక చర్యలకు పూనుకోవలసిందని అన్నారు.

ఉస్మానియా ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి సదస్యులను ఆహ్వానించారు.

1968 సెప్టెంబర్ 3 మంగళవారం
శ్రీ కీలకనామ సంవత్సర
భాద్రపద శుద్ధ ఏకాదశి
ఏకాదశి: ఉ॥ 9.21 ఉత్తరాషాఢ: తె॥ 3.41
వర్జ్యం: సా॥ 12-30 నుంచి 2-01 వరకు

1968 సెప్టెంబర్ 4 బుధవారం
శ్రీ కీలకనామ సంవత్సర
భాద్రపద శుద్ధ ద్వాదశి
ద్వాదశి: ఉ॥ 7-25 త్రయోదశి: తె॥ 5-45
శ్రవణం: రా॥ 2-43
వర్జ్యం: ఉ॥ 7.31 నుంచి 9-03 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

## కాశ్మీర్, ఫరక్కా

ఇండియా ప్రతిపాదించిన నిర్యుద్ధ సంధిని పాకిస్తాన్ ఆహ్వానిస్తుందని ఎవ్వరు ఆశించలేదు అనుకున్నట్టుగానే దాన్ని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ తిరస్కరించారు.

ఇదివరలో శ్రీ జవహర్లాల్ నెహ్రూ ఒకసారి, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఒకసారి ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య నిర్యుద్ధసంధిని ప్రతిపాదించారు. వాటిని పాకిస్తాన్ తిరస్కరించింది

తాష్కెంట్ ఒడంబడికి కూడా ఒక విధమైన నిర్యుద్ధ సంధివంటిదే ఉభయదేశాలు తమ విభేదాలను సంభాషణల ద్వారా పరిష్కరించుకొనాలనే అది ప్రతిపాదిస్తున్నది దాన్ని కూడా పాకిస్తాన్ బుట్టదాఖలు చేసింది

అయినప్పటికి ప్రధాని ఇందిరా గాంధి ఇటీవల మరొకసారి భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో నిర్యుద్ధ సంధిని ప్రతిపాదించారు దాన్ని పాకిస్తాన్ తిరస్కరిస్తుందని తెలిసి కూడా ఆమె ఈ ప్రతిపాదన చేశారు దీనికి ఒకటే కారణం చెప్పుకోవాలి. ఇండియా తన సైనిక శక్తిని విపరీతంగా పెంచుకుంటున్నదని, తమపై దురాక్రమణ జరపడమే దాని లక్ష్యమని పాకిస్తాన్ ఇటీవల దుష్ప్రచారం సాగిస్తున్నది ఈ ప్రచారాన్ని ఎదుర్కొనడానికి ఒకటే మార్గం వున్నది. పాకిస్తాన్‌పై దాడి చేయాలన్న ఉద్దేశం మనకు ఏ కోశానా లేదని, విభేదాలన్నిటిని శాంతియుతంగా, సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకొనడమే మన ఆశయమని నిస్పష్టంగా ప్రకటించడమే ఆ మార్గం విభేదాలెంత తీవ్రమైనవైనా వాటి పరిష్కారానికి యుద్ధ పద్ధతిని ఆశ్రయించబోమని తెలియజేయడమే ఆ మార్గం కనుకనే శ్రీమతి ఇందిరా గాంధి నిర్యుద్ధ సంధి ప్రతిపాదన చేశారు.

దీన్ని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ మొన్న ఒకటవ తేదీన చేసిన రేడియో ప్రసంగంలో తిరస్కరించారు. కాశ్మీర్ సమస్య పరిష్కారం కాకుండా ఏ నిర్యుద్ధ సంధికి విలువ వుండబోదట కాశ్మీర్ సమస్య పరిష్కారమైతే ఇక నిర్యుద్ధ సంధి దేనికి? అని అయూబ్‌ఖాన్ ప్రశ్నిస్తున్నారు.

నిర్యుద్ధసంధి కాశ్మీర్ సమస్య పరిష్కారమైనా అక్కరలేదు, కాకపోయినా అక్కరలేదు- ఇదీ పాకిస్తాన్ వైఖరి అంటే కాశ్మీర్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కాకపోతే దాన్ని సైనిక ప్రయోగంతో పరిష్కరించే హక్కును, అవకాశాన్ని పాకిస్తాన్ తనకు మిగుల్చుకుంటున్న దన్నమాట

ఇది అయూబ్ ప్రకటన ఆధారంగా చేస్తున్న ఊహాగానం మాత్రమే కాదు పాక్ ప్రవర్తన కూడా ఈ అభిప్రాయాన్ని బలపరుస్తున్నది కాశ్మీర్ సమస్యను సైనికంగా పరిష్కరించడానికి అది రెండుసార్లు ప్రయత్నించింది 1965లో ఒకసారి అది కాశ్మీర్‌ను కబళించడానికి యత్నించింది; విఫలమైంది అయినా, ఇప్పటికీ దానికి కాశ్మీర్‌పై ఆశ పోలేదు కనుకనే, తన సైన్యాన్ని శక్తిమంతం చేసుకొనడానికి అది వీలైన ప్రతిదేశం నుంచి ఆయుధాలను సేకరిస్తున్నది అమెరికన్ ఆయుధాలు దాని కిదివరకే వున్నాయి ఇప్పుడు వాటిని ఇతర పాశ్చాత్య దేశాల నుంచి కూడా సంపాదించాలని చూస్తున్నది చైనాతో చెలిమిచేసి మరి కొన్ని ఆయుధాలను అది సేకరిస్తున్నది ఇటీవల రష్యానుంచి ఆయుధాలు తెచ్చుకొనడానికి అది ఒప్పందం కుదుర్చుకున్నది.

ఇండియా కంటె పాకిస్తాన్ జనాభాలో, విస్తీర్ణంలో, ఆర్థిక బలంలో ఎంతో చిన్నది. పైగా దానికి అమెరికా, రష్యా, చైనాలతో సమాన స్నేహం వున్నది. ఇండియాతో విరోధం వున్నది గాని, దానినుంచి తనకు మిలిటరీ ప్రమాదం లేదని దానికి తెలుసు. అయినప్పుడు ఇంత భారీగా తన సైనికశక్తిని పెంచుకొనడంలో దాని అంతర్యం ఏమిటి? కాశ్మీర్‌ను ఎన్నటికైనా కబళించాలనే దురాశే కాదా?

పాకిస్తాన్ ఇండియాతో గల వివాదాలన్నిటిని శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే కోరుతున్నట్టు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ మొన్న ప్రకటించారు. అయినప్పుడు ఇండియా చేసిన నిర్యుద్ధ సంధి ప్రతిపాదనను నిరాకరించవలసిన అవసరం ఏమున్నది? తన ప్రకటనలో గల అంతర్వైరుధ్యాన్ని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ గమనించలేదా?

కాశ్మీర్ సమస్య పరిష్కారమైతే ఇక నిర్యుద్ధ సంధి అనవసరమని అయూబ్‌ఖాన్ ప్రపంచాన్ని నమ్మింపజూస్తున్నారు కాని, అదే ప్రకటనలో ఆయన ఇదివరకెన డు లేని ఒక కొత్త సమస్యను లేవనెత్తారు అది ఫరక్కా బరాజ్ సమస్య ఇండియా నిర్మిస్తున్న ఈ బరాజ్‌వల్ల తూర్పు పాకిస్తాన్‌లోని ఆరు జిల్లాలకు దెబ్బతగులుతుందట ఇది ఏ విధంగా సంభవమో పాకిస్తాన్ ఇంజనీర్లు నిరూపించలేకపోయారు నిజానికి తూర్పు పాకిస్తాన్‌లో నీటికొరత సమస్య లేదు వరదల సమస్యే వున్నది ఫరక్కా బరాజ్‌వల్ల ఈ సమస్య తీరడమేకాక, తూర్పు పాకిస్తాన్‌కు కావలసిన నీరు ధారాళంగా అందుతుంది. అయినా, పాకిస్తాన్ ఈ బరాజ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నదంటే, ఇండియాను ఏదోవిధంగా ఇరుకున పెట్టడం, ప్రపంచాభిప్రాయాన్ని ఇండియాకు వ్యతిరేకం చేయడమే దాని ఉద్దేశం; ఇండియాతో ఎప్పటికప్పుడు కొత్త వివాదాలను లేవనెత్తడమే దాని లక్ష్యం.

అయినప్పుడు కాశ్మీర్ సమస్య పరిష్కారమైతే అంతా చక్కబడుతుందని అయూబ్‌ఖాన్ చెప్పడం వంచన కాదా? కాశ్మీర్ పోతే ఫరక్కా, ఫరక్కా పోతే మరొకటి, పాకిస్తాన్ తలచుకుంటే పేచీలకు కొదవేమిటి?

కనుకనే, అన్ని వివాదాలను శాంతియుతంగానే పరిష్కరించుకొందామని ఇండియా ప్రతిపాదిస్తున్నది, దీన్ని పాకిస్తాన్ తిరస్కరించడం తన గత దురాక్రమణల వైఫల్యం నుంచి అది ఏమీ నేర్చుకోలేదనడానికి నిదర్శనం.

## ఘోర సంఘటన

పదిమంది కాదు, ఇరవై మంది కాదు, వంద మంది కాదు ఒక్కసారిగా ఒక్క భూకంపంలో పధ్నాలుగు వేల మంది నిహతులైనారు. ఇరాన్‌లో జరిగిన ఈ దుస్సంఘటన అత్యంత విషాదకరమైనది చరిత్రలో జరిగిన పెద్ద భూకంపాలలో ఒకటిగా దీన్ని పేర్కొనాలి.

శనివారంనాడు మధ్యాహ్నం ఇరాన్ తూర్పు, ఈశాన్య ప్రాంతాలలో సంభవించిన ఈ భూకంపం ఒకటి నుంచి మూడు నిమిషాలసేపే వున్నది ఈ వ్యవధిలో వందగ్రామాలు, పట్టణాలు నేలమట్టమైపోయాయి మృతులు కాకుండా మిగిలిన అసంఖ్యాక ప్రజలు నిరాశ్రయులైనారు

ఇరాన్ తరచుగా భూకంపాలకు లోనయ్యే ప్రదేశం ఈ సంవత్సరంలోనే ఏప్రిల్, జూన్ నెలలలో వాయవ్యాన, దక్షిణాన భూకంపాలు వచ్చాయి 1962లో ఒక భూకంపానికి 1200 మంది హతులయ్యారు. అయితే, మొన్నటిది అన్నిటిని మించిన దుర్ఘటన.

వరదల కంటె, అనావృష్టి కంటె, మిగిలిన అన్ని ప్రకృతి వైపరీత్యాల కంటె భయంకరమైనవి భూకంపాలు. విజ్ఞానశాస్త్రం ఎంతగా పురోగమించినా, వాటిని వారించడం ఎన్నటికి సాధ్యం కాకపోవచ్చు కాని, వాటి రాకను ముందుగా తెలియజేసి ప్రజలను హెచ్చరించే సాధనాలను కనుగొనడం, వారిని సురక్షిత ప్రదేశాలకు త్వరితంగా చేరవేయడం, భూకంపాలకు తట్టుకుని నిలబడే గృహాలను నిర్మించడం మానవ ప్రయత్నాతీతం కాదు, ఇట్టి సాధనాలు వాడుకలోనికి వచ్చిననాడు భూకంపాల వల్ల జరిగే నష్టాన్ని తగ్గించవచ్చు. విజ్ఞానశాస్త్రవేత్తలు మారణాయుధాల ఉత్పత్తిపై కంటె ఇట్టి మానవోపయోగకర సాధనాలను కనిపెట్టడానికి తమ శక్తియుక్తులను వినియోగిస్తే మంచిది.

ఇరాన్‌కు సంభవించిన దురదృష్టానికి రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ తెలిపిన సానుభూతిలో యావద్భారతదేశం పాలుపంచుకోగలదు భూకంప బాధితులకు చేతనైన వస్తు సహాయం పంపించడం కూడా మన కనీసపు విధి కాగలదు.

# స్వేచ్ఛా ప్రియులకు చెక్ సంఘటనల గుణపాఠాలు

**1938** లో చెకొస్లొవాకియాను కబళించిన జర్మన్ నియంత హిట్లర్ ఏదైతే చెప్పాడో-చెకొస్లొవాకియాను ముట్టడించిన రష్యన్ నియంతలు సరిగా అదే పనిచేయడం చరిత్ర చర్విత చరణమా? అనిపిస్తుంది. సూడెటన్ జర్మన్ల ప్రతినిధిగా పాపిస్టు ఏజెంటుగా ప్రవర్తించిన కొనాడ్ హెన్‌లిన్ పిలుపుపై స్వాతంత్ర్య రక్షణకు చెకొస్లొవాకియాలో ప్రవేశిస్తున్నామని హిట్లరు 1938లో ప్రకటించినట్టే చెకొస్లొవాకియా ప్రజానాయకులు సోషలిస్టు సమాజరక్షణకు రష్యా సేనలను ఆహ్వానించినట్టు ప్రకటించుకోవడం ఆశ్చర్యాన్ని కలిగించడం అటుంచి హాస్యాస్పదంగా వుంది. ప్రజల సగంతులు అటుంచి చెకొస్లొవాకియా కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం రిష్యా దురాక్రమణను ఖండించింది. చరిత్ర అదేపనిగా సంఘటనలను తిరగ్రాతలోంచేమో తెలియదు. కాని, అనాడు - అంటే 1938 అక్టోబరులో జర్మన్ చేతులలో వడి ముక్కచెక్కలైపోయిన చెకొస్లొవాకియాను- దాని మిత్రరాజ్యాలైన హంగరీ, పోలెండులు అందినవరకు కబళుకున్నాయి. చెకొస్లొవాకియాపై దండయాత్రకు పూనుకొన్న రష్యాకు తోడుగా పోలెండు, హంగరీలు ఈ నాడు మిత్రదేశాలయినాయి. అనాటి చెకొస్లొవాకియా అధ్యక్షుడు డాక్టర్ బేనిస్ ప్రతిఘటన నిష్ప్రయోజనమని రాజీనామా చేసి దేశాన్ని వదిలివేశాడు. ఫలితం జర్మను సేనలు నిరాటంకంగా దేశాన్ని ముట్టడించాయి. సరిగా అలాగే నేటి చెకొస్లొవాకియా అధ్యక్షుడు-"దురాక్రమణను శాంతియుతంగా ఖండించండి. ప్రతిఘటించి ప్రయోజనం వుండకపోవచ్చు" నని ప్రకటించాడు. ఆకాశంలో యుద్ధ విమానాలు-వీధులలో కిరాతక టాంకులు చెకొస్లొవాకియాలో స్వైరవిహారం చెయ్యగలిగాయి.

అర్ధరాత్రి (ఆగస్టు 21 రాత్రి) ప్రశాంతంగా నిద్రిస్తున్న ప్రాగ్ పట్టణ వీధులు రష్యన్ టాంకుల రణగొణ ధ్వనితో భయకంపితమై పోయాయి. ఈ వార్తను విన్న పార్టీ నాయకులు కేంద్ర కమిటీ కార్యాలయంలో చేరారు. రాత్రంతా ఆ కార్యాలయంలో లైట్లు వెలుగుతూనే వున్నాయి. ఈ వార్త విని నేషనల్ అసెంబ్లీ ఆ అర్ధరాత్రి హడావుడిగా సమావేశమైనది. కాని, వీరి విలాపాలను ఎవరు వింటారు? ప్రాగ్ వీధులకు ఎగబడిన రష్యన్ మృత్యు శకటాలు ఎంత కర్కోటకమైనవో 21 అర్ధరాత్రి ముక్కచెక్క ముట్టడికి ముందు నడిచిన చరిత్రను చెకొస్లొవాకియా స్వాతంత్ర్య కాముకులు విస్మరించినట్టుంది. లేక తెలిసి నిర్వీర్యులై పోయినారేమో? ఉత్తరం నుంచి రష్యా, పోలెండ్‌లు, దక్షిణాది నుంచి తూర్పు జర్మనీ, తూర్పు దిశ నుంచి హంగరీ, బల్గేరియాలు ఆకస్మికంగా లక్షలాది సైన్యంతో చుట్టుముట్టినప్పుడు రెండు కోట్ల లోపు జనాభా వున్న ఆ చిన్న దేశం కమ్యూనిస్టు కూటంలో భాగమై ప్రపంచంలో ఒంటరి అయిపోయిన ఆ భూభాగం, అట్టి కబంధ హస్తాలనుంచి తప్పించుకొనడం దుస్సాధ్యమని నిస్పృహ చెందివుండవచ్చు. దండయాత్రకు ముందు వారం రోజులనుంచి పదవీ భ్రష్టులైన విదేశీయ రష్యన్ ముఠా దిన చర్యలు అనుమానాస్పదంగా వున్నవని. వేలాది రష్యన్ అయూవాలు అధ్యక్ష స్థానం నుంచి తొలగింపబడిన నొవోట్నీ ముఠాకు అంది వున్నవని రష్యన్ సైన్యం దేశంలో ప్రవేశించినపుడు - ప్రతిఘటనను విధ్వంసం చేయడానికి - చెకొస్లొవాకియా కమ్యూనిస్టుపార్టీలోని స్వేచ్ఛావాదులను, ఇతర జాతీయ ప్రజాస్వామ్య అభిలాషులను ఎద్దుటికత్తుడి

శ్రీ
జి. సి. కొండయ్య

వధించడమో - నిర్బంధించడమో ఒకేసారి చేయడానికి కుట్ర పన్నినారని అట్టియా-పశ్చిమ జర్మనీ పత్రికా విలేకరులు వెల్లడించారు.

ఈ కుట్ర వివరాలు భవిష్యత్ గర్భం నుంచి బయట పడకుండా వుండలేవు. కాని, ఒకటి స్పష్టమైపోయింది, రష్యన్ సేనలు సరిహద్దులు దాటుతున్నపుడే దేశంలో రష్యన్ ముఠా సహకారంతో నెలకొల్పిన రహస్య రేడియో - చెకొస్లొవాకియా ప్రజలను అయోమయులను చేయడానికి మోసపు ప్రచారం ప్రతి నిమిషం చేస్తూ వచ్చింది. ఈ సమాచారాన్ని పరిశీలిస్తే తెలుస్తున్న సత్యం ఒకటే. దీర్ఘమైన, లోతైన కుట్రకు ఆదేశం బలియైపోయింది.

బ్రాటిస్లావాలో రష్యా-చెకొస్లొవాకియా నాయకుల సంయుక్త సమావేశం తర్వాత ఢిల్లీలో ఒక మిత్రుని ఇంట జరిగిన చర్చలలో చెకొస్లొవాకియా సంక్షోభం ప్రధానమైన అంశమైనది. ఆ చిన్న మిత్రబృందంలో కొందరు విదేశీ విలేకరులున్నారు. ఒక ఫ్రెంచి విలేకరి అనాడు చేసిన వ్యాఖ్యానం ఎంత లోతయిందో నేటి ఈ దురదృష్ట ఘటనలు వెల్లడిస్తున్నాయి. చెకొస్లొవాకియన్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి డ్యూబ్‌చెక్‌కు పార్టీలో, ప్రజలలో అధిక సంఖ్యాకుల బలము వున్నమాట నిజం. అంత మాత్రాన అతడు సురక్షితంగా వుండలేదు. రష్యాలో మరొక తీవ్రమైన ప్రతిఘటన అతడికి తప్పదు. బహుశా అది యుద్ధరంగంలో కావచ్చును" అని ఆ మిత్రుడు అన్నాడు.

రెండు దశాబ్దాలు కమ్యూనిజాన్ని ఆచరించిన చెకొస్లొవాకియా కమ్యూనిస్టులు దానిని రక్షించిన ప్రజలు ఎందుకీనాడు తమ ఇష్టంవచ్చిన సాంఘిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను నిర్మించుకునే హక్కును సంపాదించుకొనడానికి లాభప్రదమవుతుందా? అనే ప్రశ్నకు రష్యన్ ప్రభువులు ఏమి చెప్పినా గత యిరువదేండ్ల కమ్యూనిస్టు ప్రపంచ గృహభిద్రాలు దాసికది అనేక రహస్యాలను బయట పేనింది. రష్యన్ పాలనలకు మిగిలింది ఒకే ఒక బోలు సమాధానం. పశ్చిమదేశాల విప్లవ విమాతకుల సోషలిస్టు విధ్వంసకుల అమెరికా సామ్రాజ్యవాద ఏజెంట్ల ప్రభావంలోపడి సోషలిజానికి ద్రోహం తలపెట్టినారు అనే ఆరోపణ మినహా మరొక సంగతి చెప్పలేరు. ఇది నిజమని అంగీకరించిన కమ్యూనిజంలో సత్తా చిత్తయిపోయిందని ఒప్పుకోకతప్పదు. కమ్యూనిజంకోసం అర్ధశతాబ్దం అవుపూ త్యాగాలను అలవాలమైన కమ్యూనిస్టులే పోలెండు, హంగరీ, తూర్పు జర్మనీ నుంచి నేటి చెకొస్లొవాకియా వరకు ఎదురు తిరిగడం జరిగింది. వీరు ఇంత జరిగిన తర్వాత ఆకస్మికంగా అమెరికా ఏజెంట్లు అయిపోయినారంటే అర్థం కమ్యూనిజం కన్నా అమెరికాకు దాసోహం కావడమే ఆత్మగౌరవమని భావించినారని ఒప్పుకోవలసి వుంటుంది. కమ్యూనిజం సర్వమానవ సమస్యలను పరిష్కారపు గుళికగా ప్రారంభంలో భ్రమించిన ప్రజలు అనుభవంలో భరించడం దుస్సాధ్యమని భావించి వుండాలి. ఏ రాజకీయ- సాంఘిక పద్ధతి నైనా ప్రజలు యిష్టగించలేనప్పుడు మార్పు చేయడం ప్రయత్నిస్తారు, ప్రజాస్వామ్య దేశాలలో తరచు దీనిని చూస్తున్నాము. అలాంటి మార్పు సాధ్యం కాని దేశాలలో తిరగబడడానికి ప్రయత్నిస్తారు, ఇదే సాధ్యం కాదనుకుంటే తట్టుకొనలేని జనం దేశాన్ని వదిలి పారిపోతుంటారు. పాకిస్తానులో జరిగిందిదే. కమ్యూనిస్టు దేశాలలో జరుగుతున్నది ఇదే. ఇందుకు దక్కని సామ్యాన్ని తూర్పు జర్మనీ. అర్ధకోటి ప్రజలు ఆ చిన్న భూభాగం నుంచి పారిపోయి తుదకు దేశం చుట్టు గోడకట్టుకొనవలసి వచ్చింది. వాదం కోసం ఎవరెన్నయినా చెప్పవచ్చు కాని, పంచేంద్రియాలకు కనిపించే నగ్న సత్యాలను దాచడం కష్టం. చెకొస్లొవాకియా ప్రజలు యిది వినడం కాకుండా వారి నిత్య జీవితంలో చూచారు. తూర్పు యూరప్‌కు తలమానిక వంటి పారిశ్రామిక సంపద కలిగిన దేశం అనబడిన అది యిప్పుడు ఒక ఉగ్రహమై పోయింది. ఎగుమతి దిగుమతులు రిష్యా నిర్ణయంపై ఆధారపడ్డాయి. స్వేచ్ఛగా ఇతర ప్రపంచంతో వ్యాపార సంబంధం బందైపోయింది. ఫలితం పారిశ్రామికంగా దెబ్బతిన్నది. వ్యవసాయ, వ్యాపార సంబంధాలే కాకుండా- ఆర్థిక, రాజకీయ రంగాలలో రష్యన్ ఉత్తరువులకు తలవంచక తప్పలేదు.

(సశేషం)

# వెనుకబడిన తరగతుల సమస్యల పరిశీలనకు ఉన్నతాధికార సంఘం

## అఖిలభారత షెడ్యూల్డు కులాల, జాతుల ఢిల్లీ సదస్సు తీర్మానం

### ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు అభివృద్ధి సంస్థను ఏర్పరచాలని సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2—

హరిజనుల, యితర వెనుకబడిన తరగతుల సమస్యలను, రాజ్యాంగంలో వారికి కల్పించిన వివిధ రక్షణలు, ఏర్పాటు చేసిన సౌకర్యాలు ఏ విధంగా అమలు జరుగుతున్నదీ పరిశీలించేందుకు ఉన్నతాధికార కమిషన్‌ను నియమించాలని అఖిల భారత షెడ్యూల్డు కులాల, జాతుల, వెనుకబడిన తరగతుల సదస్సులో విన్న ఇక్కడ ఆమోదించిన ఒక తీర్మానంలో కోరారు.

రెండు రోజులుగా జరుగుతున్న ఈ సదస్సు విన్నటితో ముగిసింది.

దేశ సమైక్యతకు, పరిపుష్టికి వీరు తమవంతు కర్తవ్యం నిర్వహించడానికి వీలుగా వారి సాంఘిక, విద్యాభివృద్ధికి తీసుకోదగు చర్యలను గురించి ఆ కమిషన్ సూచనలు చేయాలని కూడా ఆ తీర్మానంలో కోరారు.

"ఇతర భారతీయులతో దాటు అన్ని జీవన రంగాలలను షెడ్యూల్డు కులాల, జాతులను సమాన స్థాయికి తీసుకురానంత వరకు, వారితో కలిసి పోయేటట్టు చేయనంతవరకు, రాజ్యాంగంలో వారికి ఏర్పాటు చేసిన ప్రత్యేక రక్షణల అవసరం ఉందని సదస్సు గట్టిగా అభిప్రాయపడుతున్నది" అని కూడా ఆ తీర్మానంలో తెలియజేశారు.

సమాజంలోని వెనుకబడిన వర్గాలకు, ప్రత్యేకంగా షెడ్యూల్డు కులాల, జాతుల విద్యా, ఆర్థిక ప్రయోజనాల పెంపుదలకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సాంఘిక అన్యాయాలనుంచి, అణిచివేతకాలదోపిడీనుంచి వారికి రక్షణ కల్పించాలని నిర్దేశించిన రాజ్యాంగంలోని 46 వ విధానంలోని అంశాలను గత రెండు దశాబ్దాలుగా అమలు జరపనందుకు సదస్సు "తన తీవ్ర ఆశాభంగాన్ని" వెల్లడించింది.

"ముఖ్యంగా తోటీలు, మునిసిపల్ కార్మికులు ఇంకా చాలా నీచమైన జీవితం గడుపుతున్నారని, ఏ నాగరిక సమాజానికైనా యిది సిగ్గుచేటైన విషయమని" కూడా ఆ తీర్మానంలో ఉటంకించారు.

హరిజనుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి షెడ్యూల్డు కులాలకు, జాతులకు ఋణాలు గ్రాంటులు యివ్వడానికి ఆర్థికాభివృద్ధి సంస్థను ఏర్పాటుచేయాలని ఆ తీర్మానంలో సూచించారు. అందుమూలంగా వారు పరిశ్రమలు, వాణిజ్యం ప్రారంభించేందుకు ఉపయోగపడుతుందని తెలియజేశారు, చేనేత, తోళ్ళ పరిశ్రమలకు ప్రత్యేక రక్షణ కల్పించాలని, పారిశ్రామిక సంస్థలయా మానవ్యంలోను, వివిధ వ్యాపారాలలోను శిక్షణకు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం గాని లేక మునిసిపాలిటీలు గాని నిర్మించే పారిశ్రామిక వాడలలోను, మార్కెట్లలోను స్థలాలను, దుకాణాలను వారికి కేటాయించాలని ఆ తీర్మానంలో కోరారు.

షెడ్యూల్డు కులాల, తరగతులలోని మెజారిటీ ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నందున, వ్యవసాయ కార్మికులుగా పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి వున్నందున, భూకమతాల పరిమితి చట్టం అమలు జరిపిన తరువాత మిగులు భూమి నంతటిని వారికి కేటాయించాలని సదస్సు సూచించింది.

షెడ్యూల్డుకులాలకు, జాతులకు కోవరేటివ్ ఫార్మింగ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని, వారికి కేటాయించిన భూమి అభివృద్ధికి వడ్డీలేకుండా ఋణాలు ఇవ్వాలని కూడా ఆ తీర్మానంలో కోరారు.

జీవనవ్యయం పెరిగిన దృష్ట్యా హరిజనులకు స్కాలర్ షిప్పులకుగాను తగినంతగా నిధులను కేటాయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సదస్సు విజ్ఞప్తి చేసింది.

సర్వీసులలో రిజర్వేషన్ల విషయం గురించి ప్రస్తావించి, షెడ్యూల్డు కులాలకు రిజర్వు చేసిన స్థానాలు చెదురుగా భర్తీ చేయబడుతున్నాయని, ప్రత్యేకంగా సుపీరియర్ ఉద్యోగాల విషయంలో ఇది జరుగుతున్నదని ప్రమోషన్‌లు యివ్వడం చాలా కష్టంగా ఉందని, అనేక సందర్భాలలో వారి న్యాయమైన హక్కులను "ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం" చేస్తున్నారని తెలియజేసినట్లుగా సర్వీసులలో ఉద్యోగపరీయాన కంలోను, ప్రమోషన్‌ల విషయంలోను వారి ప్రయోజనాలను ఎప్పుడు కనిపెట్టి ఉండడానికి స్వతంత్ర యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలని సదస్సు కోరింది.

అస్పృశ్యత ఎంతవరకు తొలగిందో అదింది, ఏ మేరకు ఉన్నది అంటనా చేయడానికి కమిషన్ ఏర్పాటు చేయాలని కూడా కోరుతూ సదస్సు తీర్మానించింది.

## అహమ్మదాబాద్ మునిసిపల్ కార్మికుల సమ్మె

### శ్రీ ఇందూలాల్ యాగ్నిక్ జోక్యం ఫలితంగా విరమణ

అహమ్మదాబాద్, సెప్టెంబరు 2— నిన్న అర్ధరాత్రి నుంచి ప్రారంభించి తలపెట్టిన అహమ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల నిరవధిక సమ్మె, మహా గుజరాత్ జనతా పరిషత్ నాయకుడు శ్రీ ఇందూలాల్ యాగ్ని జోక్యం ఫలితంగా విరమించుకున్నారు.

మునిసిపల్ ఉద్యోగుల ప్రతినిధులకు, మునిసిపల్ అధికారుల మధ్య అంగీకారం కుదిరిన తరువాత సమ్మె విరమించాలనే నిర్ణయం చేశారు.

ఉద్యోగుల కోర్కెలలో ఎక్కువ భాగాన్ని కార్పొరేషన్ అంగీకరించింది.

## పర్ది ప్రజల ఆదర్శ కృషి

పర్ది, సెప్టెంబరు 2—బంజరు భూముల సమస్యను పరిష్కరించినందుకు, తద్వారా "మహాత్మాగాంధీ ప్రబోధించిన అహింసా పద్ధతి ద్వారా ఆర్థిక విముక్తి కలిగించే మార్గం చూపించినందుకు కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎస్, గురుపాదస్వామి విన్న పర్ది ప్రజలను అభినందించారు.

"పర్ది బంజరు సత్యాగ్రహ" వార్షికోత్సవం సందర్భంగా ఇక్కడ చేరిన పదివేలమంది రైతులనుద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పై అభినందనలు తెలియజేశారు. సాగు భూములుగా మార్చడానికి గాను తమ వద్ద ఉన్న విస్తృతమైన బంజరుభూములను రైతులకు ఇప్పించేందుకు కీర్తిశేషులు ఈశ్వరలాల్ చూటూ భాయ్ దేశాయ్ ఈ ఉద్యమాన్ని ప్రారంభించారు.

టోక్యో, సెప్టెంబర్ 2— ఆఫ్రో-ఆసియన్ సౌహార్ద సంఘం అసాధారణ సమావేశంలో పాల్గొనే నిమిత్తం కమ్యూనిస్టు దక్షిణ వియత్నాం ప్రతినిధివర్గం కయిరోకు బయలుదేరివెళ్ళినట్టు మొన్న ఉత్తరవియత్నాం వార్తా సంస్థ ప్రకటించింది.

సిస్టర్ నివేదిత శతజయంతి సందర్భంగా అక్టోబరు 27 వ తేదీన విడుదల కానున్న 20 పైసల స్టాంపు

## అంతర్జాతీయ కుష్ఠు నివారణ సభలు

### సెప్టెంబరులో లండన్‌లో ఏర్పాటు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 2—సెప్టెంబర్‌లో లండన్‌లో జరుగనున్న తొమ్మిదవ అంతర్జాతీయ కుష్ఠురోగ నివారణ సభలకు ఇండియాతో సహా వివిధ దేశాల నుంచి మూడు వందలమంది ప్రతినిధులు హాజరవుతారు.

బి. బి. ఎస్. వార్త ప్రకారం సభలు సెప్టెంబరు 16 నుంచి 21 వ తేదీ వరకు జరుగుతాయని తెలుస్తున్నది. అంతర్జాతీయ కుష్ఠు నివారణ సంఘం ఆధ్వర్యాన జరిగే ఈ సభలకు మద్రాసులోని కుష్ఠు మిషన్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ ఆర్. టి. కచ్ రాని అధ్యక్షత వహిస్తారు.

## గఫర్‌ఖాన్‌ను ఆహ్వానించేందుకు అఖిల పక్షనాయకుల తీర్మానం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2— భారత స్వాతంత్ర్యోద్యమ నాయకులలో అగ్రగణ్యుడు, ఫఖ్తూనిస్థాన్ నాయకుడు అయిన ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ ఎనభైవ జన్మదినోత్సవ సందర్భంలో ఆయనను ఇండియాకు ఆహ్వానించే తీర్మానాన్ని అఖిలపక్ష నాయకులు అంగీకరించారు.

గఫర్‌ఖాన్ జన్మదినోత్సవ జాతీయ సంఘం ఆధ్వర్యంలో విఠల్‌భాయ్ పటేల్ హౌస్‌లో ఏర్పరచబడిన సభలో అఖిలపక్ష నాయకులు పలువురు ప్రసంగించారు

వక్తలలో ఆచార్య కృపలానీ, ప్రొఫెసర్ హిరేన్‌ముఖర్జీ, శ్రీ ఎస్. ఎమ్. జోషీ, అతల్ బిహారీ వాజ్‌పాయ్ మున్నగు వారున్నారు.

గాంధి శత జయంత్యుత్సవాలను గఫర్‌ఖాన్ ప్రారంభించాలని, ఆయనే అందుకు తగినవారని ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ సూచించారు.

## తెలంగాణా ఎన్.జి.ఓ.ల హక్కుల పరిరక్షణ

### అయిదేళ్ళపరకు పొడిగించాలని వరంగల్ సభలో ఎన్.జి.ఓ.ల విజ్ఞప్తి

వరంగల్, సెప్టెంబరు 2—ఆంధ్రప్రదేశ్ నిర్మాణం జరిగేటప్పుడు తెలంగాణ ఉద్యోగుల హక్కులను ఇచ్చిన హామీ కాలపరిమితిని ఇంకా అయిదు సంవత్సరాల వరకు పొడిగించవలసిందిగా ఇటీవల ఇక్కడ జరిగిన ఒక సభలో కోరబడింది.

ఈ సభకు తెలంగాణా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ కె. ఆర్. అమోన్ అధ్యక్షత వహిస్తూ తెలంగాణా ఉద్యోగులకు ప్రమోషన్లు, తదితర సర్వీసు వసతులలో అన్యాయం జరిగిన పెక్కు సందర్భాలను పేర్కొన్నారు.

ఎటువంటి ఏర్పాటు ఉద్యమం ప్రారంభించడం ఎన్.జి.ఓల ఉద్దేశ్యం కాదని, తమకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఎట్టుదలగా వున్నారని ఆయన స్పష్టం చేశారు.

ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, ఇతర రాజకీయ పక్షాల నాయకులు ఎన్.జి.ఓల కోర్కెలకు మద్దతుఇస్తూ వాళ్

# "దేశ భవిష్యత్తును రాజకీయ నాయకులకు విడిచిపుచ్చరాదు"

## బొంబాయి గోష్ఠిలో మేధావులకు డాక్టర్ పి. బి. గజేంద్ర గడ్కర్ ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1— సాంఘిక, ఆర్థిక న్యాయంకోసం కృషిచేస్తున్న మేధావులు దేశ భవిష్యత్తును కేవలం రాజకీయ నాయకులకు వదిలివేయరాదని భారత సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ గజేంద్రగడ్కర్ ఉద్ఘాటించారు.

గాంధి శాంతి సంస్థవారు నిర్వహించిన 'ప్రజాస్వామ్యం—అహింస" అనే సమస్యపై నాలు రోజుల గోష్ఠి ముగింపు సందర్భంలో ప్రసంగిస్తూ. అధికారాన్ని అంటిపెట్టుకొనడమే తమ లక్ష్యమన్న మూఢనమ్మకం" రాజకీయ పక్షాలలో పెంపొందడం ప్రారంభించినదని ఆయన విమర్శించారు.

అయితే, గత జనరల్ ఎన్నికలే మొట్ట మొదటిసారిగా జరిగిన నిజమైన ఎన్నికలని ఆయన అన్నారు. ఈ ఎన్నికలలో ప్రజలలో రాజకీయ చైతన్యం వెల్లివిరిసినదని ఆయన చెప్పారు.

తాము మోసగించబడినట్లు ప్రజలు భావిస్తున్నారని, ప్రజలు తమ నైరాశ్యాన్ని, ఆగ్రహాన్ని ఆందోళనద్వారా వ్యక్తం చేస్తున్నారని ఆయన చెప్పారు.

రాజకీయపక్షాలు ఎరవరం చేసుకొంటున్న విమర్శలు, వారి వినాశాల ప్రభావం ప్రజలపై వుండబోదని ఆయనచెప్పారు

ప్రజాస్వామ్యం అహింసా పద్ధతులలో కొనసాగగలదన్న వాతావరణాన్ని దేశంలో సృష్టించాలని డాక్టర్ గజేంద్ర గడ్కర్ మేధావులకు ఉద్బోధించారు.

ఒకేపక్షం దీర్ఘకాలం అధికారాన్ని అంటిపెటుకొనడం వల్ల అరసత్వం, అవినీతి ప్రబలగలవని ఆయన హెచ్చరించారు.

రాజ్యాంగం అభివృద్ధి నిరోధకమైనదని, జాతీయ సమస్యలను వీధులలో పరిష్కరించుకొనవచ్చునన్న మన నైతత్వం కొందరిలో ప్రబలినదని. ఇది ప్రజాస్వామ్య విచ్ఛిత్తికి దారితీయగలదని ఆయన అన్నారు.

ధనబలాలవల్ల విశ్వాసం, ఎన్నికలద్వారా అధికారం బదిలీకి అవకాశం కల్పించడమే భారత రాజ్యాంగంలో ప్రధానమైనదని ఆయన అన్నారు. ఇది కడచిన జనరల్ ఎన్నికలలో స్పష్టమైనదని ఆయన ఉద్ఘాటించారు.

గాంధి శాంతి సంస్థకు చెందిన శ్రీ జి. రామచంద్రన్ ఈ గోష్ఠికి అధ్యక్షత వహించారు. రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ ప్రారంభోత్సవం జరిపారు.

గత మూడు రోజులుగా జరిగిన ఈ గోష్ఠిలో శ్రీయుతులు ఆర్. ఆర్. దివాకర్, యు. న్. ఢేబర్, డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, ఎం. సి. చాగ్లా, డాక్టర్ హెచ్. ఎన్. కుంజ్రూ, ప్రొఫెసర్ హుమయూన్ కబీర్, డాక్టర్ అన్నాదురై ప్రసంగించారు.

## చెక్ కమ్యూనిస్టు పార్టీలో మార్పులు

### డ్యూబ్‌చెక్ ప్రతిపాదనలకు కేంద్రకమిటీ ప్లీనమ్ ఆమోదం

బెల్‌గ్రేడ్, సెప్టెంబర్ 1— చెకోస్లొవాకియా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్లీనం సమావేశం సభ్యత్వంలో మార్పులకు సంబంధించి కొన్ని ప్రతిపాదనలను ఆమోదించడంలో నేటి రాత్రి ముగిసినట్లు ప్రాగ్ నుంచి యుగోస్లావియా వార్తా సంస్థ తెలియచేసింది.

దేశంలో ప్రస్తుత పరిస్థితిని గురించి, రానున్నకాలంలో పార్టి ముందుగల లక్ష్యాలను గురించి ప్రథమ కార్యదర్శి డ్యూబ్‌చెక్ సమర్పించిన వివేదికను ప్లీనం పరిశీలించింది.

పార్టీ ప్రెసీడియంలోను, సెక్రటేరియట్‌లోను డ్యూబ్‌చెక్ చేసిన మార్పులను ప్లీనమ్ ఆమోదించింది.

ప్లీనమ్ సమావేశానికి చెకోస్లొవాకియా ప్రెసిడెంట్ స్వొబోదా, నేషనల్ అసెంబ్లీ అధ్యక్షుడు జోసఫ్ స్మిర్కొవస్కీ ప్రభృతులు హాజరై ప్రసంగించినట్లు కూడా ఆ వార్తాసంస్థ వెల్లడించింది.

## ప్రాగ్‌లో ప్రేలుడు

ప్రాగ్, సెప్టెంబర్ 1— సోవియెట్ సేనల అధీనంలోగల ఒక భవనం ముందు ప్రేలుడు సంభవించడంలో సోవియెట్ సాయుధ శకటాలు ప్రాగ్‌లో తమ గస్తీని మరింత కట్టుదిట్టం చేసినట్లు చెక్ వార్తా సంస్థ సెకెకా తెలియజేసింది.

ఇవాళ ఉదయం నాలుగు గంటలకు ఆ ప్రేలుడు వల్ల కిటికీలు బద్దలైనవని తెలుస్తున్నది. చెక్ పౌరుల పట్టాలను గురించి ఎటి వార్తలు లేవని పోలీసులు చెప్పారు. ఈ ప్రేలుడుకు కారణం తెలియరాలేదు

## చెక్ కొత్త విదేశాంగ మంత్రి

ప్రాగ్, సెప్టెంబర్ 1— చెకోస్లొవాకియాను సోవియెట్ సేనలు ఆక్రమించుకున్నప్పుడు విదేశాలలో వున్న విదేశాంగ మంత్రి డాక్టర్ జరి హజెన్ స్థానంలో శాశ్వతిక విదేశాంగ మంత్రిగా అదే కాలంలో ఉప మంత్రి వాక్లేవ్ ప్లెస్కోట్‌ను మినియంచాడు.

## తూర్పు యూరప్‌లో పరిణామాలు

### అవసరమైతే అమెరికా సేనలను సమీకరించగలదట

వాషింగ్టన్, సెప్టెంబర్ 1— చెకోస్లొవాకియాను రష్యా ఆక్రమించడం వల్ల సైనిక బలాబలాలలో మార్పులు వచ్చిన పక్షంలో అవసరమైతే యూరప్‌లో తమ సేనల సమీకరణకు అమెరికా సిద్ధంగా వున్నదని అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు.

గత శనివారంనాడు విదేశాంగ శాఖలో జరిగిన నాటో రాష్ట్రాల రాయబారుల సమావేశంలో చెక్ సంక్షోభంపట్ల, దుమేనియా విషయంలో కూడా రష్యా జోక్యంచేసుకొనగల్గిన పదంతులవల్ల అమెరికా తీవ్రంగా ఆందోళన చెందుతున్నట్టు అమెరికన్ ప్రతినిధి చెప్పారు.

అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి జాన్ లీడీ మాట్లాడుతూ తూర్పు యూరప్‌లో పరిణామాలు తమకు తీవ్ర ఆందోళన కలుగచేసినవని అన్నారు.

రష్యా చర్యలు నాటో రాజ్యాలు తిరిగి సైనికంగా సమాయత్తం కావడానికి, రెండు దశాబ్దాల క్రితం స్టాలిన్ కాలంలో ఏర్పడిన ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం తిరిగి నెలకొనడానికి దారితీయగలవని అమెరికా హెచ్చరించింది.

## స్వతంత్ర పార్టీ జాతీయ సదస్సు

### అక్టోబర్ 5, 6 తేదీలలో భువనేశ్వర్‌లో జరపడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1—స్వతంత్ర పార్టీ జాతీయ సదస్సు అక్టోబర్ అయిదు, ఆరు తేదీలలో భువనేశ్వర్‌లో జరపాలని కార్యవర్గం నిర్ణయించింది.

ఈ విషయాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దండేకర్ వెల్లడిస్తూ, పార్టీ జనరల్ కౌన్సిల్ ఒక రోజు ముందుగా సమావేశమౌతుందని అన్నారు.

కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశం అక్టోబర్ మూడవ తేదీన జరుగుతుందని ఆయన చెప్పారు.

స్వతంత్ర పార్టి జాతీయ సదస్సు గతంలో 1966 డిసెంబర్‌లో ఢిల్లీలో జరిగింది.

## నైజీరియాలో యుద్ధం

పోర్టు హార్కోర్టు (నైజీరియా) సెప్టెంబర్ 1— ఫెడరల్ నైజీరియన్ సేనలు బయాఫ్రా పరిపాలన కేంద్రమైన ఆబాలో ప్రవేశించినట్టు సైనికవర్గాలవారు నేడిక్కడ వెల్లడించారు.

### విమాన దాడులలో 60 మంది మృతి

మాహియాకు 28 మైళ్ళ దూరంలో నైజీరియా విమానాలు జరిపిన దాడిలో 60 మంది మరణించారని, నూరుమంది గాయపడినారని బయాఫ్రన్ అస్పత్రి అధికారులు నేడు తెలియజేశారు.

## బ్రెజివిల్ కాంగో ప్రెసిడెంట్ బర్తరఫ్

కిన్షాసా, సెప్టెంబర్ 1— బ్రజవిల్ కాంగో ప్రెసిడెంట్‌ను బర్తరఫ్ చేసినట్టు గతరాత్రి దౌత్యవర్గాలద్వారా వచ్చిన వార్తలను నేడు బ్రజవిల్ "విప్లవ రేడియో" ధ్రువీకరించింది.

గత శుక్రవారం నుంచి ప్రెసిడెంట్ మాసెంబా—డిబాట ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న సాయుధ తిరుగుబాటుపై వ్యాఖ్యానిస్తూ ఆ రేడియో పై విషయం తెలియచేసింది.

## కయిరోలో అరబ్ రాజ్యాల మంత్రుల సమావేశం ప్రారంభం

కయిరో, సెప్టెంబర్ 1— పశ్చిమ ఆసియా సమస్యపై అరబ్ రాజ్యాల విదేశాంగమంత్రుల ఆయిదు రోజుల సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది.

పశ్చిమ ఆసియాలో శాంతి సాధనకు సమితి శాంతిదూత గున్నార్ జారింగ్ జరుపుతున్న కృషిని గురించి కూడా వారు చర్చలు జరుపుతారు.

ఈ చర్చలు రహస్యంగా జరుగుతున్నప్పటికీ, జోర్డాన్, అరబ్ రిపబ్లిక్, చెకోస్లొవాకియా మంత్రులు జారింగ్ శాంతి కృషిని గురించి మాట్లాడారని, దానిపై వారి అభిప్రాయాలను తెలియజేశారని ఆ సమావేశం సన్నిహిత వర్గాలవారు తెలియజేశారు.

## హైదరాబాద్‌లో వర్షపు జల్లులు

హైదరాబాద్, సెప్టెంబర్ 2— బాలకొలం నుంచి వేసవి పరిస్థితి చవిచూస్తున్న హైదరాబాద్ నగరంలో నేటి సాయంత్రం వర్షపు జల్లు పడింది. అయితే, ఈ జల్లులు కొద్దిసేపు మాత్రమే.

# "మొలాసెస్‌పై కంట్రోలు రద్దు చేయాలి"

## విజయవాడ సభలో రాష్ట్ర ఖండసారి ఫ్యాక్టరీల యజమానుల అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, సెప్టెంబర్ 2—

ఖండసారి పంచదార ఫ్యాక్టరీలలో ఉత్పత్తి అయ్యే మొలాసిస్‌పైన ప్రభుత్వం ఆంక్ష విధించడం న్యాయంకాదని ఆయా ఆర్డరులను వెంటనే రద్దుచేయాలని నేడు ఇక్కడ ఆంధ్రప్రదేశ్ ఖండసారి పంచదార ఉత్పత్తిదారుల సంఘం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

రాష్ట్రఖండసారి పరిశ్రమ కార్యావరణ కమిటీ నేటి ఉదయం హోటల్ మనోరమలో శ్రీ బి. కిషన్‌లాల్ అధ్యక్షతన సమావేశమై ఈ దిగువ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఇతర రాష్ట్రాలలో గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి ఆయా ప్రభుత్వాలు తోడ్పడుతున్న సందర్భంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఖండసారి పరిశ్రమకు అడ్డంకులు కల్పించడం విచారకరమని, తీర్మానంలో పేర్కొన్నారు.

ఖండసారి ఫ్యాక్టరీలలో చక్కెర దిగుబడి తక్కువ అయినప్పటికి పరిశ్రమలోని ఉప ఉత్పత్తి అయిన మొలాసిస్ అనేక విధాలుగా రైతులకు ఉపయుక్తంగా వుండగలదని, పేర్కొని, వ్యాక్యూమ్ మిల్లులో తయారయ్యే మొలాగిస్‌లో .5 శాతం వుండగా ఖండసారి ఫ్యాక్టరీలలో తయారు అయ్యే మొలాసిస్‌లో 30 శాతం చక్కెర వుంటుందని పేర్కొన్నారు. చక్కెరలో వున్న సుక్రోసును సగం చక్కెరగా మార్చి మిగిలినది బెల్లంగాను మొలాసిస్‌గాను మార్చి ఖండసారి ఫ్యాక్టరీలు లాభసాటిగా వ్యవహరిస్తూన్నాయని పేర్కొన్నారు.

వ్యాక్యూం మిల్లులు అందుబాటులో లేని చోట రైతులకు సరియైన ధరను యిచ్చి కృషిచేస్తున్న సమయంలో ప్రభుత్వం మొలాసిస్‌పైన ఆంక్ష విధించి వ్యాక్యూమ్ మొలాసిస్‌తోపాటు ఖండసారి మొలాసిస్ కూడా టన్ను ఒకటికి 6.70 పైసలు అమ్మవలసినదిగా ఆర్డర్లు జారీచేయడం ధర్మబద్ధం కాదని, అట్టి పరిస్థితులలో ఫ్యాక్టరీలను నిర్వహించడం కష్టతరమని తీర్మానించారు.

పై తీర్మానాన్ని డాక్టర్ ఎస్. సత్యనారాయణ ప్రతిపాదించగా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జె.వి.కె. రాజు బలపరిచారు.

అధ్యక్షులు శ్రీ కిషన్‌లాల్ ప్రసంగిస్తూ గత సంవత్సరం ఖండసారి ఫ్యాక్టరీలు అనేక ఇక్కట్లకు గురియైనవని అన్నారు. పంచదార ఫ్యాక్టరీ యజమానులు జరిపే ఆందోళన సరియైనదికాదనిఅన్నారు. ఖండసారి ఫ్యాక్టరీలవల్ల పెద్ద ఫ్యాక్టరీలకు ఏనిధంగానూ నష్టం రాదని ఆయన తెలియజేశారు.

మొలాసిస్‌పైన ఏ రాష్ట్రంలో నూ కంట్రోలు అమలు పరచలేదని, మన రాష్ట్రంలో మొలాసిస్‌పైన ఆంక్షవిధిస్తే ఖండసారి ఫ్యాక్టరీలు బంద్ అవగలవని ఆయన హెచ్చరించారు.

పరిశ్రమలకు సవ్వంవస్తే జాతీయ ఆదాయం తగ్గగలదని అన్నారు. ఖండసారి ఫ్యాక్టరీలు వివిధ రకాలైన వస్తువులను చెల్లిస్తూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంపు చేస్తున్నవని. ఇట్టి ఎత్తిత్తులలో కంట్రోల్సు విధిస్తే ఫ్యాక్టరీలను నిర్వహించడం కష్టమనే విషయాన్ని ప్రభుత్వం గమనించాలని ఆయన తెలియచేశారు.

కడప శాసనసభ్యులు శ్రీ ఆర్, రాజగోపాలరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఖండసారి పరిశ్రమను సరిగా అవగాహన చేసుకొనలేదని, ఉద్యమాన్ని నిర్వహిస్తే కాని ప్రభుత్వం అర్థంచేసుకొనదని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని పెద్ద ఫ్యాక్టరీలలో పాటు చిన్న ఫ్యాక్టరీలకు కూడా ఒకే రేటుకు మొలాసిస్ సరఫరా చేయమనడం న్యాయం కాదని, వ్యాపారాన్ని ఏ విధంగా నిర్వహించాలో తెలియరావడం లేదని ఆయన తెలియజేశారు.

శ్రీకాకుళం జిల్లా వాస్తవ్యులు శ్రీ డి. కొండలరావు ప్రసంగిస్తూ రైతుల ప్రోత్సాహంవల్లనే ఖండసారి పరిశ్రమ అభివృద్ధిచెందినదని పరిశ్రమను నాశనం చేయాలనే దృక్పథాన్ని ప్రభుత్వం విడనాడాలని ఆయన అన్నారు.

శ్రీ అన్నె వంజీవచౌదరి మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్డరులను మార్చుచేస్తే కాని పరిశ్రమకు పురోగతి లేదని అన్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ జి.వి.కె. రాజు సందన సమర్పణచేస్తూ రాష్ట్రంలో 75 ఖండసారి ఫ్యాక్టరీలు, 20 ఆధునాతన ఫ్యాక్టరీలు వున్నాయని, ప్రభుత్వం సరియైన పరిశ్రమలకు సాయపడితే అధికోత్పత్తిని సాధించగలమని అన్నారు.

సమావేశానికి శ్రీయుతులు బోడం అప్పారావు, మేకా రాధాకృష్ణ, ఎం. బాబూరావు, ఎం. ఎస్. శాస్త్రి, ఎన్. వి. సరసయ్య, ఆర్. తోగారావు, తెంటు లక్ష్మీనారాయణ, డి. కొండలరావు, ఎం. గుడుమూర్తి, డి. అప్పలనాయుడు, పి. లక్ష్మణరావు, సి. హెచ్. రాధాకృష్ణమూర్తి, ఆర్. రాజగోపాలరావు, కె.వి. విశ్వేశ్వరరావు, ఎం. పిలర్, డాక్టరు డి. వి. ఎస్. శర్మ, కె. వి. కె. రాజు, ఎం. విశ్వనాథం, మామిడి రాజగోపాలనాయుడు ప్రభృతులు హాజరయ్యారు.

# "పత్రికా స్వాతంత్ర్యాన్ని హరించే చర్య"

## ఆంధ్రప్రదేశ్ ప్రెస్ బిల్లు పట్ల స్వతంత్ర పార్టి జాతీయ కార్యవర్గం ఆందోళన

న్యూఢిల్లి, సెప్టెంబర్ 1— ప్రస్తుతం అసెంబ్లీకి చెందిన సెలెక్ట్ కమిటీ పరిశీలనలో వున్న ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక అధికారాల (ప్రెస్) బిల్లుపట్ల స్వతంత్ర పార్టీ జాతీయ కార్యవర్గం నేడు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది

పత్రికలను ఇతరపట్టి కేషన్‌లను ప్రజా భద్రత, అసత్య, అశ్లీలం పేరిట అదుపు చేయడానికి అణచడానికి ఈ బిల్లు వల్ల విశేషాధికారాలు రాష్ట్ర ప్రభుత్వానికి లభ్యంకాగలవని కార్యవర్గం పేర్కొన్నది

మరొక తీర్మానంలో చెకోస్లొవాకియాపై అకారణంగా సోవియెట్ యూనియన్, దాని ఉపగ్రహ దేశాలు దాడి చేయడాన్ని కార్యవర్గం విశేషంగా విమర్శించింది.

సోవియెట్ దురాక్రమణను ఖండించడంలో ఇండియా ప్రభుత్వం విఫలం కావడంవల్ల కార్యవర్గం విచారం వెలిబుచ్చింది. భద్రతాసంఘంలో ఓటింగ్‌కు హాజరు కాకపోవడంవల్ల మాస్కోకు ఇండియా లొంగిపోయినట్టు సూచిస్తున్నదని కార్యవర్గం ఆరోపించింది.

ఇండియా విదేశాంగ విధానం కూడా నిష్పక్షపాతమైనట్టు. పాకిస్తాన్‌కు సోవియెట్ ఆయుధ సహాయంవల్ల పదితబోతున్నదని మరొక తీర్మానంలో కార్యవర్గం పేర్కొన్నది. మన విదేశాంగ విధానంలో నిష్పక్షపాత్మకమైన మార్పులు చేయడం అవసరమని కార్యవర్గం సూచించింది.

అస్సాం పునర్వ్యవస్థీకరణకు సంబంధించి అస్సాం ప్రజలకు లొగడ ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం త్రోసిపుచ్చిన దని కూడా మరొక తీర్మానంలో స్వతంత్ర పార్టీ ఆరోపించింది.

అస్సాం గిరిజన ప్రజల పట్ల పూర్తి పాసుభూతిని కార్యవర్గం వ్యక్తంచేసింది. రాజ్యాంగయుతమైన శాంతియుతమైన పోరాటానికి సమైక్యత కావలసిందిగా కార్యవర్గం అస్సాం ప్రజలను కోరింది.

దేశంలో వరదలు, దుర్భిక్ష పరిస్థితులకు సంబంధించి కూడా అనేక తీర్మానాలను కార్యవర్గం ఆమోదించింది.

## దక్షిణ వియత్నాంలో భీషణ సమరం

### 244 మంది హానోయ్ సైనికుల మృతి

సైగాన్, సెప్టెంబర్ 1— నిన్న దక్షిణ వియత్నాంలో జరిగిన వివిధ పోరాటాలలో 244 మంది ఉత్తర వియత్నాం సైనికులు మరణించినట్టు సైగాన్ సైనిక ప్రతినిధి నేడు చెప్పారు.

టాంచులు, శతఘ్నులు, ఎఫ్—100 సూపర్ సేబర్‌యుద్ధ విమానాలతో విస్తైనిక మండలానికి రెండు మైళ్ళ దూరంలో వున్న ఉత్తర వియత్నాం బంకర్లపై దాడి చేసినట్టు ఆయన చెప్పారు.

ఈ పోరాటంలో ఇద్దరు అమెరికన్‌లు మరణించారని, 24 మంది అమెరికన్‌లు గాయపడినారనికూడా ఆయన తెలియజేశారు.

## మెకార్థీ ఓటమితో నిరాశచెందిన యువతి ఆత్మహత్య

న్యూయార్క్, సెప్టెంబర్ 1— వియత్నాం యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలలో చురుకుగా పాల్గొన్న 22 ఏండ్ల వయసుగల కాలేజీ యువతి ప్రెసిడెంట్ పదవికి డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిత్వాన్ని సెనెటర్ మెకార్థి పొందలేకపోవడం వల్ల విరాశ చెంది ఆత్మహత్య చేసుకొన్నది.

## "అసెంబ్లీ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాలి"

### శ్రీమతి ఈశ్వరీబాయి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 2—కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలలో తప్పమొత్తం రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర దుర్భిక్ష పరిస్థితిని గురించి చర్చించే నిమిత్తం రాష్ట్ర అసెంబ్లీ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడం చాలా అవసరమని శాసనసభ్యురాలు శ్రీమతి జె. ఈశ్వరీబాయి నేడొక పత్రికా ప్రకటనలో వివరించారు.

మొలాసిస్‌పైన ఏ రాష్ట్రంలో నూ

# జలియన్ వాలాబాగ్ హత్యాకాండ: కొన్ని రహస్యాలను తెలిపే డాక్యుమెంట్

న్యూఢిల్లి, సెప్టెంబర్ 1 — 1919లో జరిగిన "జలియన్ వాలాబాగ్" హత్యాకాండకు సంబంధించి కొన్ని చరూహలకరమైన విషయాలను వెల్లడిచేసే "ఒక అసాధారణమైన పత్రం"ను తాను కనుగొన్నట్టు కురుక్షేత్ర యూనివర్సిటీకి చెందిన రీడర్ నే డిక్కడ ప్రకటించారు.

కనుగొన్న ఈ పత్రం కలకత్తాలో హంటర్ కమిటీ సాక్ష్యానికి(దీనినే 1919 అవకతవకల దర్యాప్తు సంఘం అంటారు.) సంబంధించిన ఆరవ సంపుటిగా రీడర్ శ్రీ వి. ఎన్. దత్త నేడు తెలియజేశారు.

1919 లో బొంబాయి, ఢిల్లీ, పంజాబ్‌లలో జరిగిన అల్లర్లకు కారణాలను దర్యాప్తుచేసి, అందుకు అనుగుణమైన వర్యలను గైకొనే నిమిత్తం హంటర్ కమిటీని అప్పుడు నియమించడం జరిగింది.

ఈ సంపుటిని ఒక విదేశీయుని నుంచి తాను లభ్యం చేసుకున్నట్టు శ్రీ దత్త వివరించారు. అప్పటి పంజాబ్ చీఫ్ సెక్రటరీ శ్రీ జె.పి. థాంప్సన్, సర్ మైకేల్ ఓడయ్యర్, సర్ ఉమర్ హయత్‌ఖాన్‌ల సాక్ష్యానికి సంబంధించిన పొదోలు, జలియన్‌వాలాబాగ్ హత్యాకాండపై పంజాబ్ ప్రభుత్వం రహస్య నివేదిక, పంజాబ్‌లో ఆందోళనకు సంబంధించి జిల్లాలవారీగా నివేదిక, రహస్య పోలీసు నివేదికలో తనవద్ద వున్న ఆరవ సంపుటిలో వున్నట్టు శ్రీ దత్త తెలియజేశారు.

ఈ సంపుటిని స్వర్గీయ సర్ సి. శంకరన్‌నాయర్ నుంచి అప్పుడు స్వాధీనం చేసుకొని,తరువాత దానిపై నిరూపోపి లోపల అంశాలను కన్నడకుండా చేయడం జరిగిందని శ్రీ దత్త వెల్లడించారు.

# వ్యవసాయ సమాచార సేకరణ ప్రాధాన్యం

## నిపుణుల శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తూ జగ్‌జీవన్‌రామ్ వివరణ

న్యూఢిల్లి, సెప్టెంబర్ 2— దేశంలో వ్యవసాయ పథకాలను సక్రమంగా వేయడానికి, అమలు జరపడానికి వ్యవసాయ సమాచారాన్ని వివరంగా సేకరించవలసిన అవసరాన్ని గురించి కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు నొక్కి చెప్పారు

ఆహార, వ్యవసాయ సంస్థ లక్ష్యార్థాన అనిజూ దేశాలను ఏర్పాటుచేసిన వ్యవసాయ సమాచార సేకరణ నిపుణుల శిక్షణా కేంద్రాలకి ప్రారంభోత్సవంచేస్తూ ఆయన పై విషయం చెప్పాడు.

1970 సంవత్సరంలో జరప తలపెట్టిన ప్రపంచ వ్యవసాయ సమాచార సేకరణ ప్రయత్నంగా యిప్పుడు ఈ శిక్షణా కేంద్రం ప్రారంభించబడింది.

"ఆహారధాన్యాల ఉత్పత్తిలో మన వ్యవసాయ విధానం గొప్ప విజయం సాధించిన ప్రస్తుత స్థితిలో భారత దేశం ఈ విషయంలో ఎక్కువ అసక్తిలో వుందని" ఆయన చెప్పాడు.

వర్తమాన దేశాలలో వ్యవసాయ సమాచార సేకరణను సక్రమ మార్గంలో అభివృద్ధి అయ్యేందుకు ఒక సమగ్రమైన విధానాన్ని రూపొందించవలసిందని ఆయన ప్రపంచ బ్యాంకులను విజ్ఞప్తి చేశారు.

భారతదేశంలో సహా మొత్తం పదహారు దేశాలు ఈ శిక్షణా కేంద్రంలో పాల్గొంటున్నాయి. ఈ కేంద్రం 11 వారాలపాటు సాగుతుంది. శిక్షణ పొందుతున్న 39 మంది నిపుణులలోను పదహారుమంది భారతీయులు, మిగిలినవారు విదేశీయులు.

## రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులు

(1 వ పేజీ తరువాయి)

నష్టాన్ని రైతాంగం ఎదుర్కొనవలసి వస్తున్నదని ఇంత నష్టం నుంచి కోలుకోవడానికి రైతాంగానికి ఎంతో ఆర్థిక సహాయం అవసరమని శ్రీ వి. వి. రాజు తెలియజేశారు.

కరవు నివారణకుగాను రాష్ట్రం తలపెట్టిన ఖర్చు నీర్వర్థ నష్టంలో చాలా కొద్ది శాతం మాత్రమే భర్తీచేయగలదని, అందువల్ల రాష్ట్రంలో వ్యవసాయాన్ని పునః ప్రతిష్ఠం చేయాలంటే బ్యాంకులు, ఎరవతి సౌకర్యాలు కల్పించే తదితర సంస్థలు పుష్కలంగా రైతులకు సహాయం చేసేందుకు ముందుకు రావాలని శ్రీ రాజు విజ్ఞప్తి చేశారు.

పున్న నూతన పూడిక తీయడానికిగాని, నూతులను లోతుచేయడానికి, రెండువందల అడుగుల దాకా బోరింగ్ తవ్వడానికిగాని, బ్యాంకులు పుష్కలంగా పరపతి సౌకర్యాలు కలుగజేయాలని అన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ బోజరెడ్డి మాట్లాడుతూ, ఋణాలు మంజూరుచేయడంలో భూమితనిఖా బ్యాంకివారు చేస్తున్న జాప్యాన్ని తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్ జిల్లాలో భూముల కొత్త వాల్యుయేషన్ ప్రకారం, గత అయిదు నెలలుగా భూమితనిఖా బ్యాంకుల నుంచి ఏ ఒక్కరికి ఋణసౌకర్యం లభించలేదని తెలియజేశారు

భూమి తనిఖా బ్యాంకుల ద్వారా సరాలంలో ఋణాలు పుష్కలంగా లభ్యం చేస్తే, గ్రామానికి కనీసం రెండు దాపులైనా త్రవ్వకం ప్రారంభమైతే, ప్రతి గ్రామంలో రెండువందల మందికి పని కల్పించడం జరగగలదని అన్నారు.

హైదరాబాద్ జిల్లాలో ఎత్తుగ్రామం కరవైపోతున్నందున మేతలేక అనుదినం వందలాది ఎద్దులను కబేళాలకు తోలడం జరుగుతున్నదని అన్నాడు.

జిల్లాలో 401 పంచాయతీలు వున్నవని, ప్రతి పంచాయతీకి ఒక చౌకడిపో పెట్టించి సరస ధరలకు ఆహార ధాన్యాలను సరఫరా చేయాలని సూచించారు.

కరవు పనులకుగాను హయత్‌నగర్ సమితికి కనీసం పది లక్షల రూపాయలైనా మంజూరు చేయాలని సమితి అధ్యక్షులు శ్రీ ప్రభాకర రెడ్డి కోరారు.

ఎప్పుడు సమృద్ధిగా నీటిలో నిండే ఏదులాబాద్‌గ్రామం, లక్ష్మీనారాయణసాగర్ ఈ సంవత్సరం పూర్తిగా ఎండిపోయిందని ఆయన తెలియజేశారు.

ఆ చెరువుకింద ఏటా 1200 ఎకరాలలో వరిసాగు అవుతున్నదని, ఈసారి అనావృష్టి వల్ల 200 ఎకరాలలో మాత్రమే నాట్లు వేసినా, చెరువు ఇప్పుడు ఎండిపోయినందు వరిచేలు మాడిపోయాయని శ్రీ ప్రభాకర రెడ్డి అన్నాడు.

హయత్ నగర్‌లో జరిగిన బహిరంగ సభలో రెవిన్యూమంత్రి మాట్లాడుతూ, కరవు పరిస్థితులను ఎదుర్కొనడానికి ప్రభుత్వ సహాయం పూర్తిగా లభించగలదని హామీ నిచ్చారు.

## చేవెళ్ళ తాలూకాలో దుర్భిక్ష పరిస్థితి

### వెంటనే 1500 టన్నుల ఆహార ధాన్యాలను తరలించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 2— హైదరాబాద్ జిల్లా చేవెళ్ళ తాలూకాలో దుర్భిక్ష పరిస్థితు లేర్పడిన దృష్ట్యా ఆ ప్రాంతానికి వెంటనే 1500 టన్నుల ఆహారధాన్యాలను తరలించాలని శాసనసభ్యులు శ్రీ టి. సత్యనారాయణ నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గ్రామాల నుంచి అనేక మంది ప్రజలు రోజూ చేవెళ్ళ తాలూకా లభీకులువచ్చి, సహాయక చర్యలకోసం విజ్ఞప్తి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

మొత్తం తాలూకాలో అసు పర్యటించడం జరిగిందని, పల్లాకాలం ఆరంభంలో వేసిన పంటచేలు అనావృష్టివల్ల ఎండిపోయినవని ఆయన వివరించారు.

ఆ తాలూకాలో త్రాగినీటికి మంచినీరు లేదని. ఎత్తులకు మేత కూడా కరువైనదని ఆయన పేర్కొన్నారు.

## ఇండో-సోవియెట్ ద్వైపాక్షిక చర్చలు

### వారం రోజులపాటు వాయిదా వేయవలసిందిగా మాస్కో సూచన

న్యూఢిల్లి, సెప్టెంబర్ 2—నిర్ణయ తేదీన ఇక్కడ ప్రారంభంకావలసిన ఇండో-సోవియెట్ ద్వైపాక్షిక చర్చలను వారం రోజులపాటు వాయిదా వేయవలసిందిగా రష్యా కోరినట్టు తెలుస్తున్నది.

ఈ అభ్యర్థనను భారత ప్రభుత్వం సమ్మతిస్తే ఈ సమావేశం 12,13,14, తేదీలలో జరగవచ్చు.

ఈ చర్చలలో పాల్గొనే భారత ప్రతినిధి వర్గానికి విదేశాంగ శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. ఆర్. భగత్, సోవియెట్ ప్రతినిధి వర్గానికి డికోలాయ్ పిస్కునోవ్ నాయకత్వం వహిస్తారు.

## గుజరాత్ అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

### స్వతంత్ర పార్టీ సభ్యునిపై స్పీకర్ చర్యకు నిరసనగా

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 2—స్పీకర్ దూలింగ్‌కు వ్యతిరేకంగా సభనుంచి వాకౌట్ చేసినందుకు స్వతంత్ర పార్టి సభ్యుడు డాక్టర్ మనహర్‌లాల్ షాను చర్చలో పాల్గొనరాదని స్పీకర్ ఆదేశించారు.

ఆ సభ్యునిపై స్పీకర్ అ చర్యతీసుకొన్న తర్వాత స్వతంత్ర, పి.ఎస్.పి, ఎస్.ఎస్.పి, జనతావిశిష్టులను చెందిన దాదాపు 12 మంది సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు.

అంతకు

# "సోవియెట్ విశ్వాసాన్ని తిరిగి పొందడమే ప్రస్తుతం చెకొస్లొవాకియా పరమ కర్తవ్యం"

## కమ్యూనిస్టు పార్టీ సమావేశంలో శ్రీ డ్యూబ్‌చెక్ వివరణ

### వార్సా సంధి రాజ్యాల కీలక ప్రయోజనాలను సరిగా అవగాహన చేసికొనకపోవడం లోపమని స్పష్టీకరణ

ప్రాగ్, సెప్టెంబరు 2—

సోవియెట్ విశ్వాసాన్ని తిరిగి పొందడమే చెకొస్లొవాకియా ముందు నేడున్న పరమ కర్తవ్యమని నిన్న కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సమావేశంలో శ్రీ అలెగ్జాండర్ డ్యూబ్‌చెక్ ఉద్బోధించారు

పార్టీ ప్రథమ కార్యదర్శి శ్రీ డ్యూబ్‌చెక్ సెంట్రల్ కమిటీ సమావేశంలో చేసిన ప్రసంగం ముఖ్య భాగాలను నిన్న ప్రాగ్ రేడియో ప్రసారం చేసింది.

శ్రీ డ్యూబ్‌చెక్ ఇలా పేర్కొన్నాడు :-

"చెకొస్లొవాక్ నాయకత్వం ఇటీవల జరిగిన పరిణామాలను అవగాహన చేసికొనడంలో వార్సా సంధి రాజ్యాలు అపోహపడినవని అభిప్రాయ పడింది.

"ఈ రాజ్యాల కీలక ప్రయోజనాలు మన లక్ష్యాలను పరిమితం చేస్తున్నవనే విషయాన్ని మనము గ్రహించ లేకపోయాము. ఇంత మేరకు మన పార్టీ నాయకత్వంపై సోవియెట్ యూనియన్ నమ్మకం సన్నగిలింది. మనపై విశ్వాసరాహిత్యాన్ని తొలగించుకొనడం నేటి మన ప్రథమ కర్తవ్యం.

"తాను వహించిన బాధ్యతలకు చెకొస్లొవాకియా కట్టుబడి వుండబోదన్న అనుమానాలకు తావివ్వరాదు.

"ఇట్టి మార్గాన్ని అనుసరించినప్పుడే మనము సేనల ఉపసంహరణను సాధించగలుగుతాము. నష్ట పరిహారాన్ని, ఆర్థిక సహాయాన్ని పొందగలుగుతాము. చిట్ట చివరకు మన అంతరంగిక వ్యవహారాలలో అన్యుల ప్రమేయం లేని స్థితిని చేరగలుగుతాము."

మాస్కోతో ఇటీవల చర్చలు జరిగిన చెకొస్లొవాక్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించిన ప్రెసిడెంట్ లుడ్విక్ స్వొబోడా ఉదాత్త గుణాలను శ్రీ డ్యూబ్‌చెక్ ప్రస్తుతించారు.

చట్టబద్ధమైన చెకొస్లొవాక్ సంస్థలు నేడు తిరిగి పనిచేయగలుగుతున్నవంటే, దేశ ప్రతినిధులు తిరిగి తమ పదవులను కొనసాగించగల్గుతున్నారంటే ప్రెసిడెంట్ స్వొబోడా ప్రదర్శించిన రాజనీతిజ్ఞతయే కారణమని శ్రీ డ్యూబ్‌చెక్ శ్లాఘించారు.

పార్టీ సెంట్రల్ కమిటీ ప్రస్తుత సమావేశంలో కొత్త ప్రెసీడియంను ఎన్నుకొన్నది. ప్రధాని శ్రీ ఆల్డ్రిచ్ సెర్నిక్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

దేశంలో యథాస్థితి శీఘ్రంగా తిరిగి నెలకొనడానికి దోహదకరంగా పార్టీ కృషి చేయవలసివున్నదని శ్రీ డ్యూబ్‌చెక్ ఉద్బోధించారు.

దేశంలో తిరిగి మామూలు పరిస్థితి ఏర్పడినప్పుడు ఆక్రమణ సేనలు అంచెల వారీగా వైదొలగి, సంస్కరణల కార్యక్రమాన్ని అమలుపరచడానికి వీలుకలుగగలదని పార్టీ నాయకుడు ప్రకటించారు.

చెకొస్లొవాకియా మాస్కో ఒప్పందాలను పూర్తిగా పాటించి, రక్షణ, భిన్నత విభాగాలను, అంతరంగిక మంత్రిత్వ శాఖను పటిష్ఠం చేసుకొనవలసి వున్నదని అయన స్పష్టీకరించారు.

విదేశ వ్యవహారాలు రక్షణ, దేశభద్రతలకు సంబంధించిన వ్యవహారాలలో ప్రతికలు, రేడియో, టెలివిజన్ సంస్థలపై శాస్త్రీయంగా సెన్సార్ విధించ అవసరమని ప్రచార సాధనాల బాధ్యతలపై పరిధి విషేధాలను ప్రవేశపెట్టడం కూడా వాంఛనీయమని అయన అన్నారు.

కమ్యూనిస్టు నాయకత్వానికి నేషనల్ ఫ్రంట్ మినహాగా ఇతర రాజకీయపక్షాలకు పార్టీ పరిధి కూడదని పార్లమెంట్‌లోని అన్ని వరలకు నేషనల్ ఫ్రంట్ ప్రాతినిధ్యం వహించగలదని శ్రీ డ్యూబ్‌చెక్ ప్రకటించారు.

చెకొస్లొవాకియా ఇంతకు పూర్వంవలె తన ఆర్థిక సమస్యలను పరిష్కరించుకుని, సోషలిస్టు దేశాలతో సంబంధాలను పరిరక్షించుకోవాలని అయన విశదం చేశారు.

వార్సా సంధి చెకొస్లొవాకియాను, కమ్యూనిస్టు దేశాలకు మధ్య శాశ్వతమైన సంబంధాలను నెలకొల్పినదని, అంతే తాత్కాలికమని మనము పూర్తిగా వ్యతిరేకించినవని శ్రీ డ్యూబ్‌చెక్ ఉద్ఘాటించారు.

ప్రజలతో సమైక్యం కావడం కమ్యూనిస్టుపార్టీ విధానానికి ప్రధాన ప్రాతిపదిక అని, దాన్ని విస్మరించిన ఎడలలో మొత్తం జాతికి నోషలిజానికి తీరనిహాని కలుగగలదనీ అయన హెచ్చరించారు.

అతివాదులు చేసే ప్రచారానికి తాము వశులం కావనీ అయన ఉద్ఘోషించారు.

వార్సా సంధి రాజ్యాల సేనలు మూడు దేశాలలో వైదొలగగలవని ప్రథమ దశ ఇదివరకే ప్రారంభమైనదనీ అయన చెప్పారు.

సేనలు పట్టుతమైన ప్రత్యేక ప్రాంతాలు తరలిపోగలవని శ్రీ డ్యూబ్‌చెక్ ప్రకటించారు.

"ఇదంతా మన సరిహద్దుల పరిపాలనపై మన ప్రజలకు అధికారపట్టు పుంటుంది. రాష్ట్ర పార్టీ తన లక్ష్యాలను సరిదిద్దుకొనగలదు. పార్టీ మధ్య సమైక్య భావాన్ని పెంపొందింపడం తప్ప, వైద్య విద్యవంటి సమస్యలపై చర్చలు జరుగుతాయి.

అత్యవసరం" అని శ్రీ డ్యూబ్‌చెక్ నొక్కి వక్కాణించారు.

### ప్రెసిడెంట్ స్వొబోడా వివరణ

ప్రెసిడెంట్ స్వొబోడా పార్టీ సెంట్రల్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ, తాను రాయబారాలను తిరస్కరించి, రాజీనామా చేసివున్న పక్షంలో మరింత రక్తపాతం జరిగివుండేదని పేర్కొన్నాడు.

ఇప్పటికి జరిగిన రక్తపాతమే తన మనస్సుకు ఎంతగానో కలవరం కలిగించిందని, అందుచేత పరిస్థితి మరింతగా విషమించడానికి వీలుకలిగించే విధానాన్ని విడనాడి, రాజకీయ పరిష్కారాన్ని అభిలషించినట్టు ప్రెసిడెంట్ స్వొబోడా స్పష్టీకరించారు.

బహుశా ఫలితాలను చూచి భగ్నాశులైనవారు కొందరు మనలో వుండే వుండవచ్చునని. కాని, మన రాజ్యాంగ సంస్థలు తిరిగి పని చేస్తున్నవని. పౌర జీవితం తిరిగి యథా స్థితిని పొందుతున్నదని, మనలను ఎదుర్కొన్న విషమస్థితి గురించి విముక్తులమౌతున్నామని అయన వివరించారు.

"మాస్కోలో మనం వహించిన బాధ్యతలను నెరవేర్చవలెనంటే ప్రజా విరుద్ధమైన చర్యలు కొన్నింటిని మనము తీసికొనాలి. మనము వాటిని ఆచరించక తప్పదు. లేకపోతే, మనకు మహాప్రమాదం వాటిల్లగలదు" అని ప్రెసిడెంటు స్వొబోడా హెచ్చరించారు.

సెంట్రల్ కమిటీలో స్థానాన్ని పొందిన సంప్రదాయవాదులైన నల్గురు సభ్యులు జాన్ విల్లర్, డ్రహోమిర్ కోల్దార్, వానిల్ బిలాక్, జాకెజ్ చెకొస్లొవాక్ పేరుని గౌరవ ప్రతిష్టలకు హాని కలిగించే చర్యను తాము తీసికొనలేదని ప్రమాణపూర్వకంగా తెలియజేసినట్టు ప్రాగ్ రేడియో వ్యాఖ్యాత పెల్లడించారు.

పార్టీకి, ప్రభుత్వానికి చెందిన సంస్థలు తిరిగి పనిచేసేటట్టు చూడడానికి మాత్రమే తాము ప్రయత్నించినట్టు వారు తెలియజేశారు.

ఈ నల్గురు సభ్యులు చేసిన ఆరోపణలను సెంట్రల్ కమిటీ విరసించింది. పెక్కుమంది చెకొస్లొవాక్‌లు వీరిని దేశద్రోహులుగా చిత్రించిన విషయం పాఠకులకు విదితమే.

ప్రారంభంలో పార్టీ ప్రథమ కార్యదర్శి శ్రీ అలెగ్జాండర్ డ్యూబ్‌చెక్ చెకొస్లొవాక్ యూనియన్‌లో అంతర్భాగంగా స్లొవాకియాకు ఫెడరల్ ప్రతిపత్తిని కల్పించే శాసనం ముసాయిదాను త్వరలో రూపొందించాలని ప్రతిపాదించారు.

## పార్లమెంటు కార్యకలాపాలపై వ్యాఖ్యలు

### ప్రస్తుతం పత్రికలు ఇబ్బందికి గురౌతున్నట్టు ప్రెస్ కౌన్సిల్ నివేదికలో సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2— పార్లమెంటరీ హక్కులకు సంబంధించిన పరిధిని పరిష్కరించ నిర్వహించనందున పత్రికలు పెక్కు చిక్కులను ఎదుర్కొంటున్నట్టు ప్రెస్ కౌన్సిల్ ప్రథమ వార్షిక నివేదికలో వివరించడం జరిగింది.

ప్రెస్ కౌన్సిల్ నివేదికను నిన్న పార్లమెంటుకు కేంద్ర సమాచార మంత్రి శ్రీ కె. కె. షా సమర్పించారు.

హక్కుల అతిక్రమణ గురించి ప్రస్తుతం సక్రమంగా నిర్వచించడం జరగలేదని, అందువల్ల పార్లమెంటు కార్యకలాపాలపై వ్యాఖ్యలు చేసేవిషయంలో పత్రికలు ఇబ్బందులకు గురౌతున్నాయని ఆ నివేదిక పేర్కొన్నది.

పార్లమెంటరీ హక్కుల సమస్యనుంచి పత్రికలకు సంబంధించిన హక్కుల సమస్యను విడదీయడంలో ఎట్టి కష్టం వుండదన్న అభిప్రాయాన్ని ప్రెస్ కౌన్సిల్ వ్యక్తం చేసింది.

శాసన సభల కార్యకలాపాలను గురించి సక్రమంగా వ్యాఖ్యానించడానికి వీలుగా చట్టబద్ధమైన చర్యలు గైకొనాలని ఆ నివేదికలో సూచించారు.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ టి. ఎస్. మూర్తి కంచాలాలో జరుగుతున్న కాస్మెటిక్ వైద్య మహాసభలకు హాజరవుతారు. 11 రోజుల పాటు జరిగే ఈ సభలలో కాస్మెటిక్ చికిత్సా విధానం, వైద్య విద్యవంటి సమస్యలపై చర్చలు జరుగుతాయి.

## జవహర్‌లాల్ నెహ్రూ అవార్డుకు కొత్త జ్యూరీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2— అంతర్జాతీయ అవగాహన పెంపొందించేందుకు ఇచ్చే జవహర్‌లాల్ నెహ్రూ అవార్డుకు ఒక కొత్త జ్యూరీని కేంద్ర ప్రభుత్వం నియమించింది.

ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, భారత ప్రధాన న్యాయమూర్తి ఎం. హిదయతుల్లా ఎక్స్ అఫీషియో చైర్మన్, జ్యూరీ సభ్యులుగా ఉంటారు.

తక్కిన సభ్యులు :- జస్టిస్ పి. జె. రెడ్డి (ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్, డాక్టర్ హెచ్. వి. ఎటాస్కర్ (పూనా యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్) శ్రీ జి. కస్తూరి (ఎడిటర్-హిందూ). మిస్ పద్మజా నాయుడు, డాక్టర్ ఎస్. కె. భట్టర్జీ.

## పాకిస్తాన్‌కు సోవియెట్ యంత్రాల సప్లయికి ఒప్పందం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2— ఢాకాలో కుదిరిన ఒక ఒప్పందం ప్రకారం 12 లక్షల పిలువగల భారీ యంత్రాలను, పిడి భాగాలను సోవియెట్ యూనియన్ పాకిస్తాన్‌కు సరఫరా చేస్తుందని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

సోవియెట్ వంపే పరికరాలను తూర్పు పాకిస్తాన్‌లోని యంత్రాల అభివృద్ధి సంస్థ ఉపయోగిస్తుంది. ఈ యంత్రాలు వచ్చే సంవత్సరం జూన్‌నాటికి పాకిస్తాన్ చేరగలవని భావిస్తున్నారు.

## చక్కెర విషయంలో ప్రభుత్వ విధానం

### ముఖ్యమంత్రుల సమావేశంలో సమీక్షిస్తారని కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2— చక్కెర విషయంలో ప్రభుత్వ విధానం గురించి సెప్టెంబర్‌లో జరిగే ముఖ్యమంత్రుల సమావేశంలో సమీక్షించడం జరుగుతుందని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ వెల్లడించారు.

జాతీయ చక్కెర మిల్లుల కార్మిక సమాఖ్యకు అనుబంధించబడిన ఉత్తర ఇండియా చక్కెర కార్మికుల సంఘాలను ద్దేశించి ప్రసంగిస్తూ మంత్రి తాము యీ విషయంపై ముఖ్యమంత్రుల అభిప్రాయాలను కోరుతూ రాష్ట్రాలకు లేఖలు వ్రాశామని చెప్పారు.

చక్కెర పరిశ్రమ ఇప్పుడు ఎదుర్కొంటున్న సమస్యల దృష్ట్యా దీర్ఘకాలిక విధానం చేపట్టడం కష్టమనీ, యిప్పుడు ప్రభుత్వానికి వీలయిన విధానాలు కంట్రోల్ డి కంట్రోల్ పాక్షిక కంట్రోల్ మాత్రమేనని అయన అన్నారు.

చక్కెర ఉత్పత్తిసరఫరాలపై సంపూర్ణమైన కంట్రోల్ విధించాలన్న శ్రీ కాశీనాథ్ పాండే అభిప్రాయం ప్రస్తావించి మంత్రి కంట్రోల్, డి కంట్రోల్ విషయాలపై విభిన్నాభిప్రాయాలున్నాయని చెప్పారు.

## బెంగుళూరులో జనరల్ కుమారమంగళం

బెంగుళూరు, సెప్టెంబర్ 2— సర్వసేనాని జనరల్ కుమారమంగళం ఇక్కడి భారత్ ఎలెక్ట్రానిక్స్, రాడార్ అభివృద్ధి సంస్థలను సందర్శించారు.

రాడార్ అభివృద్ధి సంస్థవద్ద డైరెక్టర్ బ్రిగేడియర్ ఆర్. కె. మల్హోత్రా ఆయనకు స్వాగతమిచ్చారు. దాని నిర్వహణ పట్ల అయన సంతృప్తి ప్రకటించారు.



దుర్భిక్షపరిస్థితి పరిశీలన నందర్భంలో విజయవాడరాయినూ మూలపాడుకు కేంద్రమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ వచ్చినప్పుడు తీసినఫొటో. పరిషత్తు అధ్యక్షులు శ్రీ పి. కోటేశ్వరరావు, శాసనసభ్యులు శ్రీ చనుమోలు వెంకటరావు, శ్రీ డి. మధుసూదనరావులను కూడా చిత్రంలో చూడవచ్చు.

## డాక్టర్ నాయక్

హైదరాబాద్, సెప్టెంబర్ 2— ఈనెల మూడు నుంచి ఏడు వరకు టెల్‌అవీవ్ (ఇజ్రాయెల్)లో జరుగనున్న నాలుగవ ఆసియా పసిఫిక్ కార్డియాలజిస్టుల సభకు అధ్యక్షత వహించబడలసిందిగా ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శె. నాయక్‌కు ఆహ్వానం లభించింది.

డాక్టర్ నాయక్ ఉస్మానియా యూనివర్శిటీ వైద్య శాస్త్ర ప్రధానాధికారి. ఇండియన్ కార్డియోలాజికల్ సొసైటీకి ఉపాధ్యక్షులు.

ఆ సదస్సులో గుండెమార్పిడి, కారోనరీ అర్టరీ వ్యాధులు, గుండెపై ఉష్ణజరిష్టికుల ప్రభావం, రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధులలో పంగాలు క్రమబద్ధీకరణం మున్నగు అంశాలు చర్చింపబడతాయి.

టెల్‌అవీవ్ సభ అయిన తరువాత డాక్టర్ నాయక్ అంకారాలో ప్రసంత ఆరోగ్య సంస్థ అధ్వర్యాన జరిగే వైద్య విద్యా సంబంధమైన సమస్యలో ఇండియా ప్రతినిధిగా పాల్గొంటారు.

## కోర్టుధిక్కరణ నేరం క్రింద శ్రీ రాఘవరెడ్డికి బదు పందలు జరిమానా

హైదరాబాద్, సెప్టెంబరు 2— ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ కె. రామచంద్రరావు, శ్రీ పి. జగన్మోహనరెడ్డి గత శుక్రవారం నాడు కర్నూలు జిల్లా కల్లు చెరువులు బంబాయి అధ్యక్షులు శ్రీ శె. రాఘవరెడ్డికి కోర్టు ధిక్కరణ నేరం కింద అయిదు పందలు జరిమానా విధించారు.

ఆ గ్రామానికి చెందిన శ్రీ పి. పీరారెడ్డి ఒక పిటిషన్ దాఖలు చేస్తూ గ్రామ పంచాయతీకి అయన ఎన్నిక చెల్లదని ప్రకటించబడిన తరువాత కూడా అధికారంలోనే వున్నారని పేర్కొన్నారు.

శ్రీ రాఘవరెడ్డి ఎన్నిక చెల్లదని ఆదోని మెజిస్ట్రేట్ కమిషనర్ ప్రకటించగా శ్రీ రెడ్డి హైకోర్టులోని ఉత్తర్వు తెచ్చుకొని తన తరువాత కూడా అధికారంలోనే వున్నారని పేర్కొన్నారు.

శ్రీ రాఘవరెడ్డి ఎన్నిక చెల్లదని ఆదోని మెజిస్ట్రేట్ కమిషనర్ ప్రకటించగా శ్రీ రెడ్డి హైకోర్టులోని ఉత్తర్వు తెచ్చుకొని అయన ఎన్నిక చెల్లదని ప్రకటించబడి

# తాడికొండ, పిడుగురాళ్లలో కళాశాలల ప్రతిపాదనలు

## కొండవీటి విద్యాసంస్థచే పరిశీలన

### గుంటూరులో మరొక కాలేజి, నరసరావుపేటలో మహిళా కళాశాల స్థాపనకు కూడా సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, సెప్టెంబరు 2—

గుంటూరు జిల్లాలో ఉన్నత విద్యావ్యాప్తికి శ్రీ కొండవీడు ఎడ్యుకేషన్ ట్రస్టువారు ద్విగుణీకృతోత్సాహంతో కృషి చేస్తున్నారు.

"శ్రీ కొండవీడు ఎడ్యుకేషనల్ ట్రస్టు" వారు నరసరావుపేటలో శ్రీమతి కాసు రాఘవమ్మ పేర స్త్రీల కళాశాలను ఏర్పాటు చేయడానికి నిశ్చయించారు.

శ్రీమతి రాఘవమ్మ తండ్రి శ్రీ గాదె చిన వెంకయ్య రు 1,70 వేలను విరాళంగా ఇవ్వడానికి వాగ్దానం చేశారు.

శ్రీ కొండవీడు ఎడ్యుకేషనల్ ట్రస్టు వారు గుంటూరులో కీర్తిశేషులు శ్రీ కాసు వెంకటరెడ్డి పేర వచ్చే సంవత్సరం నుంచి పురుషుల కళాశాలను ఏర్పాటు చేయడానికి నిశ్చయించిన విషయాన్ని ఇదివరకే ప్రకటించారు.

ఈ కళాశాలభవన నిర్మాణానికి స్థంభాల గరువుకు చెందిన శ్రీ పెట్టు చినపుల్లారెడ్డి పది వేల నగదు, రు. 80 వేల విలువచేసే రెండెకరాల భూమిని ఇవ్వడానికి వాగ్దానం చేశారు.

కొత్తరెడ్డిపాలెం వాస్తవ్యులు శ్రీ భవనం బలరామిరెడ్డి తన పేర ఆడిటోరియం నిర్మించడానికి రు. 30 వేలు, కాలేజీ భవన నిర్మాణానికి ఎది వేలు వాగ్దానం చేశారు.

ఇంతవరకు 12 మంది ఒక్కొక్కరు పది వేలు, అయిదుగురు ఒక్కొక్కరు అయిదువేలు, ముగ్గురు ఒక్కొక్కరు మూడు వేలు, 30 మంది ఒక్కొక్కరు 1.116 లను వాగ్దానం చేశారు.

తాడికొండ, పిడుగురాళ్ళ గ్రామాలలో కళాశాలను ఏర్పాటు చేసే విషయం పరిశీలనలో వున్నదని ఎడ్యుకేషనల్ ట్రస్టు సెక్రటరీ శ్రీ కె. బసివిరెడ్డి తెలియచేశారు.

## "వ్యక్తిగతంగా కంటె కవితా సన్మానాలు శ్రేయోదాయకం"

### ఖమ్మంలో శ్రీ రావెళ్ళ వెంకట్రావు కవి సన్మానసభలో సూచన

ఖమ్మం, సెప్టెంబర్ 2— సుప్రసిద్ధ కవి శ్రీ రావెళ్ళ వెంకట్రామారావును మొన్న స్థానిక నవ సాహితి ఆధ్వర్యాన సన్మానించారు. సభకు శాసనమండలి సభ్యులు శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షత వహించారు. శ్రీ కొలిపాక మధుసూదనరావు స్వాగతం పలికారు.

సభాధ్యక్షులు శ్రీ మోరియా ప్రసంగిస్తూ శ్రీ రావెళ్ళ వెంకట్రామారావు చిరకాలంగా ఖమ్మం జిల్లాలో సాహిత్య కృషి కొనసాగిస్తున్నారని, స్వతంత్రము, స్వేచ్ఛము అయిన ధారలో భావనాబలంతో జనాకర్షణగల రచనలు చేయగలరని అన్నారు.

డాక్టరు యలమంచిలి రాధాకృష్ణమూర్తి సభను ప్రారంభిస్తూ కవులు, రచయితలలో చాలావరకు అదుపుకభావం, మానవతాత్వ సమగ్ర పరిశీలన భృశ్చదం లోపించినట్లు కనిపిస్తున్నదని విమర్శించారు. హ్యూమరిస్ట సమాజం పెత్తనంచేసిన కాలంనాటి భావాలను, కవుల అభిరుచులను వదలించుకొని సమగ్రమానవతను దర్శింపవలెనని ఆయన ఉద్బోధించారు.

కవిగా శ్రీ వెంకటరామారావు ఈనూతన దృక్పథంలో కృతకృత్యులయారని ఆయన అన్నారు.

శ్రీ పుల్లాబొట్ల వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ శ్రీ రావెళ్ళ ప్రాచీన, ఆధునిక కవితా పద్ధతులను కూలంకషంగా ఎరిగి సుప్రసిద్ధ రచనలుచేస్తున్న గొప్ప ప్రతిభావంతులని అభివర్ణించారు.

శ్రీ రామకృష్ణరాయణం, శ్రీ పణిభట్ల వెంకటస్వయ్య కూడా శ్రీ వెంకట్రామారావు ప్రతిభను కొనియాడారు. శ్రీ యర్రం విశ్వనాథంగుప్త శ్రీ రావెళ్ళను అభినందిస్తూ పద్యాలను చదివారు.

నవ సాహితీ తరఫున శ్రీ ప్రభుదాసు సాహితీ వ్రత సమర్పణ, శ్రీ కొర్లిమర్ల నాగేశ్వరరావు నూతన వస్త్రాలను బహూకరించారు.

శ్రీ రావెళ్ళ వెంకట్రామారావు తమ సన్మానానికి కృతజ్ఞతలను తెలుపుతూ కవులైన వారికి వ్యక్తిగత సన్మానాలకంటె కవితా సన్మానాలు పరిపాటి జరపడం శ్రేయోదాయకమన్నారు. ఆయన తమ కావ్యఖండికలను కొన్నిటిని హృద్యంగా గానంచేశారు.

## శాసన మండలి సభ్యునికి విశాఖ రచయితల సన్మానం

విశాఖపట్నం, సెప్టెంబరు 2— స్థానిక రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది శ్రీ గణపతిరాజు అచ్యుతరామరాజు ఇటీవల రాష్ట్ర శాసన మండలి సభ్యులుగా ఎన్నికయినందున, రచయితల సంఘంవారు ఆయనను మొన్న సన్మానించారు.

శ్రీ అంగర కృష్ణారావు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ మహీనా స్వాగతం పలికారు.

"నేను చదివిన పుస్తకం" అన్నే అంశం గురించి సంఘం సభ్యులు ప్రసంగించారు.

## నెహ్రూ బాలానందానికి నూతన కార్యవర్గం ఎన్నిక

విశాఖపట్నం, సెప్టెంబరు 2— ఇక్కడి నెహ్రూ బాలానందం కేంద్రానికి ఇటీవల ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ దాసు సోమరాజు, ఉపాధ్యక్షులు: శ్రీ పెనుకంశెట్టి నరసింహరావు, కార్యదర్శి: శ్రీ నీలపరశెట్టి కృష్ణారావు, సహాయ కార్యదర్శి: శ్రీ కన్నం శ్రీనివాసరావు, కోశాధికారి: శ్రీ కొణతల అప్పారావు.

## విశాఖపట్నంలో సినిమాలు

| | |
|---|---|
| అలంకార్ | బస్తీలో భూతం |
| చిత్రాలయ | బాంధవ్యాలు |
| లక్ష్మి | విన్నే పెళ్లాడుతా |
| లీలామహల్ | సైకోటిక్ (ఇంగ్లీషు) |
| పూర్ణా | పర్జ (హిందీ) |
| ప్రభాత్ | మెహర్బాన్ (హిందీ) |
| రాజేశ్వరి | కలిసొచ్చిన అదృష్టం |
| రామకృష్ణా | విధి |
| సరస్వతి | షాగర్ద్ |
| వాణిమహల్ | బంగారు గాజులు. |

నల్లగొండలో జిల్లాపరిషత్తు, మునిసిపాలిటీల సభ్యుల సమావేశంలో గవర్నరు శ్రీ ఖండూభాయి దేశాయ్ ప్రసంగిస్తున్నప్పటి చిత్రం

## 'విద్యేతరవిషయాలతో కాలాన్ని వృధా చేయకండి'

### నల్లగొండ సభలో విద్యార్థులకు రాష్ట్రగవర్నర్ హితవు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్లగొండ, సెప్టెంబర్ 2— పదిహేడు, 21 సంవత్సరాల వయస్సు మధ్యలో కాలాన్ని విద్యేతర కలాపాలతో వృధా పుచ్చవలదని రాష్ట్రగవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ ఇక్కడ ఒక హరిజన హాస్టలు భవనానికి శంకుస్థాపన చేస్తూ అన్నారు.

ఈ వయస్సులో విద్యార్థులు మానసిక, శారీరక దారుఢ్యాన్ని పెంచుకోకపోతే జీవితం వృధా అవుతుందని శ్రీ దేశాయ్ వివరించారు.

గవర్నర్ దేశాయ్ నల్లగొండ జిల్లా పరిషత్ చే కళాశాల ఆవరణలో కట్టబడిన హరిజన హాస్టలు భవనానికి శంకుస్థాపన చేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ శివశంకర నారాయణ గవర్నర్‌కు స్వాగతం చెప్పారు.

సభకు, జనసంబంధ శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ అధ్యక్షత వహించారు. కళాశాల పూర్వచరిత్రను ఆయన వివరించారు.

గురువారం సాయంత్రం గవర్నర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకిని ప్రారంభించారు.

అమూల్యమైన ప్రాణాలను కాపాడడానికి అవసరమైన రక్తాన్ని ఉదారంగా ఇవ్వవలసిందని గవర్నర్ ప్రజలను కోరారు.

హాస్పిటల్ సూపరింటెండెంట్ గవర్నరుకు స్వాగతపత్రం సమర్పించారు.

బీహారులోని యురేనియా పట్టణం భద్రతకై ప్రభుత్వం ప్రత్యేక జాగ్రత్తలు గైకొంటున్నట్టు తెలుస్తున్నది.

# పల్లెలు:పట్టణాలు

**బందరు :** ఆర్. టి. సి. స్టాఫ్ మ్యూచుయల్ బెనిఫిట్ సంఘం (హైదరాబాదు)కు కార్య నిర్వాహక సభ్యులుగా ఇక్కడ జరిగిన ఎన్నికలలో నేషనల్ వర్కర్సు యూనియన్ తరఫున శ్రీ కస్తూరి నరసింహారావు, శ్రీ బి. విఠల్‌రావు, ఎంప్లాయిస్ యూనియన్ తరఫున శ్రీయుతులు వి.ఎస్. కృష్ణ, పేక్ జాసీ, వై. నారాయణరావు ఎన్నికయారు. నేషనల్ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ కోట విఠల్‌రావు విజేతలను సన్మానించారు.

**చేలెంద్ర :** బందరు తాలూకా చేలెంద్రలో శ్రీ కాకర్ల మూడి శ్రీమన్నారాయణ సతీమణి శ్రీమతి నరసమ్మ అరువేల రూపాయల ఖర్చుతో నిర్మించిన ధర్మసత్రానికి బంటుమిల్లి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ నల్లమోతు కోటిసూర్య ప్రకాశరావు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

**కోదాడు :** పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. జితేంద్రరెడ్డి కృషి ఫలితంగా, సాంఘిక సంక్షేమ శాఖవారు త్రిపురవరంలో 25 హరిజన కుటుంబాలకు 1.40 ఎకరాల భూమిని కొటాయించి గృహవసతి కల్పించారు. భూ కామందులకు ప్రభుత్వం రు. 1.800 ల నష్టపరిహారం చెల్లించినది.

**భీమవరం :** స్థానిక న్యాయవాది శ్రీ తాడిమళ్ళ జగన్నాథరావు మొన్న మునిసిపల్ కౌన్సిల్ వైస్-చైర్మన్ శ్రీ పి. చంద్రశేఖరరావును, కౌన్సిలర్లు శ్రీ కె. కృష్ణమోహన్‌ను, శ్రీ సి. రామమూర్తిని సన్మానించారు. శ్రీ ఎం. ప్రభాకరరావు, శ్రీ రామలింగరాజు పట్టణాభివృద్ధికి వారు చేయవలసిన కృషిని వివరించారు. శ్రీ చంద్రశేఖరరావు ఉచితరీతిన సమాధానం చెప్పారు.

**సత్తెనపల్లి :** తాలూకా తహసీల్‌దారు శ్రీ సయ్యద్ మహబూబ్ అలి తెనాలి తహసీల్‌దారుగా బదిలీ అయి వెడుతున్న సందర్భంగా ఆయన గౌరవార్థం ఇటీవల ఇక్కడి తాలూకా ఆఫీసులో అల్పాహార విందు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్‌దారు శ్రీ కె. వల్లరాజు తహసీల్‌దారు గుణగణాలను ప్రశంసించారు. ఆయన స్థానంలో ఇక్కడకు వచ్చిన శ్రీ శ్రీకంఠం కృష్ణమూర్తికి స్వాగతం పలికారు.

**గుంటూరు :** జిల్లా భీమా ఏజంట్సు అసోసియేషన్ కార్యవర్గ సమావేశం మొన్న ఇక్కడ జరిగినది. సమావేశానికి శ్రీ ఎస్. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఏజంట్లకు రావలసిన రిన్యూయల్ కమిషన్ బిల్లులలో జరుగుతున్న జాప్యం గురించి చర్చించి ముందు కార్యక్రమాన్ని నడపడానికి ఉప సంఘాన్ని నియమించారు.

**జొంద్రపేట :** స్థానిక భట్ట వీరన్న, వీరక నాగయ్య హైస్కూల్ మోడల్ పార్లమెంటుకు శాసన మండలి సభ్యులు శ్రీమన్నవ గిరిధరరావు ఇటీవల ప్రారంభోత్సవం కావించారు. సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వీరక చెంచయ్య అధ్యక్షత వహించారు.

**మార్కాపురం :** తాలూకా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం ప్రెసిడెంటు శ్రీ ఎస్. ఎ. సత్తార్ అధ్యక్షతన ఇటీవల జరిగినది. తమ సంఘం సభ్యులు శ్రీ పూసల గాలెయ్య గుండెపోటువల్ల హఠాత్తుగా మరణించినందుకు సంతాప,సానుభూతులను వ్యక్తం చేశారు.

**నిడదవోలు:** ఇక్కడ కొత్తగా నెలకొల్పిన శ్రీ శ్రీనివాస గాయత్రీ ఏజన్సీస్ కార్యాలయానికి మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ బి.వి.ఎల్.ఎన్. రాజు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. అతిథులకు శ్రీ జె. రమణరాజు, శ్రీ సి.వి.ఎస్. రాజు స్వాగతం చెప్పారు.

**కర్నూలు ;** బాలానంద సంఘం అధ్యర్యాన నరసింహారావుపేటలోవిచిస్మయానంద నర్సరీ స్కూల్‌లో శ్రీమతి రేవతి శతగోపన్. సంఘం శాఖను ప్రారంభించారు. అధ్యక్షులు శ్రీ సుబ్బరాయుడు స్వాగతం పలికారు. శ్రీమతి పీతాపేణు గోపాలరావు వందనసమర్పణం చేశారు.

**వేములవాడ :** రాష్ట్రమంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు ఇటీవల ఇక్కడకు వచ్చారు. శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం అగ్రహారీకులు వారితో శ్రీ రాజరాజేశ్వరునికి, రాజరాజేశ్వరీదేవికి పూజలు చేయించారు. ఆ సమయంలో జరుగుతున్న మహాలింగార్చనను మంత్రి తిలకించారు.

**రాజంపేట :** నాలుగవ తరగతి ఉద్యోగుల సభ ఇటీవల ఇక్కడి శ్రీకామాక్షిట్టివారి సత్రంలో కడప జిల్లా సంఘం ప్రెసిడెంటు శ్రీ సి. లక్ష్మయ్య అధ్యక్షతన జరిగినది, సభకు తాలూకా నాన్-గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ బి. సుబ్బన్న ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయారు. సభలో నాలుగవ తరగతి సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. అనంతరామ్ సింగు ఉపన్యసించారు.

**జోగిపేట :** ఉన్నత పాఠశాల విద్యార్థుల యూనియన్‌కు ప్రారంభోత్సవం శ్రీ ఎన్. డి. నాన్‌దేడ్‌కర్ ఇటీలలచేశారు. శ్రీ జి. రామకృష్ణ అధ్యక్షత వహించారు.

**విజయనగరం :** ఇటీవల స్థానిక పురపాలకసంఘం కార్యాలయ ప్రాంగణంలో విశాఖ జిల్లా మెడికల్, హెల్త్ ఆఫీసరు డాక్టరు బి. రామమూర్తి ఆధ్వర్యాన కుటుంబ నియంత్రణ కార్యక్రమం విషయమై బహిరంగ సభ జరిగినది. సభకు చెయిర్మన్ శ్రీ ఎ. అప్పన్నదొర అధ్యక్షత వహించారు. ఎం. ఆర్. జి. హాస్పిటల్ సివిల్ అసిస్టెంటుసర్జన్ డాక్టరు డి. భాస్కరరావు మాట్లాడారు. హెల్త్‌ఫీసరు డాక్టరు టి. వి. ఎస్. మూర్తి వందనసమర్పణం చేశారు.

**పార్వతీపురం :** తాలూకా స్వర్ణకార సంఘం సర్వసభ్య సమావేశం మొన్న శ్రీ సింగిశెట్టి సూర్యనారాయణ హాలులో శ్రీ కంటి ఉమామహేశ్వరాచారి అధ్యక్షతన జరిగినది. సభను శ్రీ చింతాడి దాలయ్యచారి ప్రారంభించారు.

**పెక్కులి :** పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ అట్టాడ జనార్దనరావు పెక్కులి మొన్న గ్రామిక జన సహకార సంఘానికి ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ జి. నీలకంఠం పట్నాయక్ అధ్యక్షత వహించారు. సహకార విస్తరణాధికారి శ్రీ కె. ఏ ను పాదం సంఘం పని పాటలు గురించి వివరించారు. సహాయ జన సంబంధాధికారి శ్రీ కవిటి ముఖలింగం, శ్రీ ప్రగడ అప్పారావు సంఘం ఆశయాల గురించి మాట్లాడారు. సంఘం అధ్యక్షులు శ్రీ జి. అప్పలస్వామి వందనసమర్పణంతో సభ ముగిసినది.

## అవనిగడ్డ : సబ్‌డిస్ట్రిక్ట్ దస్తావేజు లేఖరుల అసోసియేషన్ నిత్యావసర సమావేశం ఇటీవల దిడిసీమ వైద్యాలయ సేవా సమితి హలులో జిల్లా సంఘం ప్రెసిడెంటు శ్రీ అత్కూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యర్యాన జరిగినది. ఈ కింది కార్యనిర్వాహకవర్గం ఏర్పడినది: అధ్యక్షులు: శ్రీ మలాప్రగడ పరమేశ్వరరావు, ఉపాధ్యక్షులు: శ్రీ రేవెల నాగేశ్వరరావు, కార్యదర్శి: శ్రీ ముట్నూరి లక్ష్మీకుటుంబరావు. సహకార దర్శి: శ్రీ బాదర్ల బసవేశ్వరరావు. అర్జనైజింగ్ సెక్రటరీ: శ్రీ యలవర్తి సత్యనారాయణ.

## ఇల్లెందు : పట్టణ జనసంఘానికి ఈ కింది అడ్‌హాక్ కమిటీని ఏర్పాటుచేశారు: శ్రీయుతులు దందా సూర్యప్రకాశరావు, కొలిశెట్టి భిక్షపతి, సిహెచ్. రాజమలు, ఆర్. రతన్‌లాల్, కల్లూరి లింగయ్య, వి. సుబ్రహ్మణ్యశర్మ, బాలకిషన్ లాహోటీ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి, సభ్యులు. శ్రీ అవిర్నేని గోపయ్య వందనసమర్పణం చేశారు.

## మద్దిపాడు: ఇటీవల రుద్రవరంలో మహిళా మండలి ఆధ్వర్యాన కుట్టుపని కేంద్రానికి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ మోవర్తి పున్నయ్యచౌదరి ప్రారంభోత్సవం చేశారు. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ నల్లూరి శ్రీరామమూర్తి మాట్లాడారు. ముఖ్య సేవిక విర్మల వందనసమర్పణం చేశారు.

# వార, మాస పత్రికలలో అశ్లీల దృశ్యాలు, అసభ్యకర రచనలు

## జనసంఘం ఆధ్వర్యాన విశాఖలో నిరసన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబర్ 2— రహదారి బాటలపైన, పుస్తకాల దుకాణాలలోను నెక్కు పుస్తకాలను విచ్చలవిడిగా అమ్ముతున్నందుకు విశాఖ ప్రజలు తమ తీవ్రమైన విచారాన్ని వ్యక్తంచేశారు.

చలన చిత్రాలలోను, సచిత్రవార, మాసపత్రికలలోను అశ్లీలమైన దృశ్యాలు, అసభ్యకరమైన రచనలు పెరిగిపోవడంవలన స్థానిక జనసంఘం ఆధ్వర్యాన ఏర్పరచిన సభలో పలువురు విమర్శించారు.

విశాఖపట్టణం మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ గుడివాడ వెంకటరమణ హాజరయి, యువతీ యువకులకు సంబంధించిన సెక్స్ దృశ్యాలలో చలనచిత్ర విద్యార్థులు, దర్శకులు అవమానకరమైన ధోరణులను రెచ్చగొడుతున్నారని, వాల్-పోస్టర్లు, అశ్లీల సాహిత్య రచనల సంబంధమైన నగ్నతకలవల్ల అవినీతిని వ్యాపింపచేస్తున్నారని అన్నారు. అశ్లీలమైన ధోరణులను వారి చేందుకు తాను తీసుకోవలసిన అన్ని చర్యలను గైకొన గలనని ఆయన సభకు హామీ ఇచ్చారు.

సభకు శాసనమండలి సభ్యులు, స్థానిక ప్రముఖ న్యాయవాది శ్రీ గణపతిరాజు అచ్యుతరామరాజు అధ్యక్షత వహిస్తూ, అశ్లీలకరమైన చిత్రాలను, అసభ్యకరమైన రచనలను నిరోధించడానికి ఆందోళన అవసరమన్నారు.

డాక్టరు ఎం. ఆర్. డీన్ మాట్లాడుతూ, అర్థ నగ్న ఉద్రేక పూరితమైన నృత్యాలు గల చిత్రాల వల్ల యువతీ యువకులు చెడిపోతున్నారని విమర్శించారు.

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కందాళ శ్రీనివాసరావు తల్లిదండ్రులు తమ కుమార్తెలకు ఉద్రేకాన్ని రెచ్చగొట్టే దుస్తులను ఇవ్వవద్దని విజ్ఞప్తిచేశారు. విద్యార్థినులు సక్రమమైన దుస్తులను ధరించడానికి ప్రిన్సిపాల్సు, హెడ్‌మాస్టర్లు, టీచర్లు తగిన చర్యలను తీసికోవలెనని ఆయన కోరారు.

సమావేశం కన్వీనర్లు, జనసంఘం స్థానిక నాయకులు శ్రీ ఎన్. ఎస్. ఎస్. రెడ్డి, శ్రీ కె.ఎస్.ఎ.ఎస్. రాజుగారూ సభలో మాట్లాడారు.

## తాపేశ్వరం పరిషత్తు సంఘం

### కొత్త పాలకవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాపేశ్వరం, సెప్టెంబర్ 2— తూర్పు గోదావరి జిల్లా తాపేశ్వరం సేవా సహకార పరిషత్తు సంఘం మహాజనసభ ఇటీవల జరిగినది.

నూతన సంవత్సరానికి పాలక వర్గం అధ్యక్షులుగా శ్రీ ఇనపకోళ్ళ వీరాజు, కార్యదర్శిగా శ్రీ చుండ్రు వెంకటరాజు, కార్యవర్గం సభ్యులుగా సర్వశ్రీ పిల్లా అప్పారావు, బోడా సుబ్రహ్మణ్యం, ఇనపకోళ్ళ గోవిందరాజు, రాయి సత్యం, చొక్కా చంద్రరావు, ముత్యాల సత్యనారాయణ, రాజాన్ రాజు ఎన్నికయారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ యూనియన్, జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలకు ప్రతినిధిగా శ్రీ ఇనపకోళ్ళ వీరాజును ఎన్నుకున్నారు.

తాపేశ్వరం మార్కెటింగ్ సొసైటీ ప్రతినిధిగా శ్రీ పలేడి అప్పారావును, తాపేశ్వరం కోఆపరేటివ్ స్టోర్సుకు శ్రీ మాతిన రామారావును, రామచంద్రపురం సెంట్రల్ బ్యాంకి ప్రతినిధిగా శ్రీ ముత్యాల శ్రీరామకృష్ణను మహాజనసభలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

## మేపరిషత్తు వార్షికోత్సవం

తాపేశ్వరం, సెప్టెంబర్ 2— తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా తాపేశ్వరం శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి దేవాలయంలో మేపరిషత్తు 16 వ వార్షికోత్సవం శ్రీ బుల్లెసు అప్పన్న శాస్త్రి అధ్యక్షతన ఇటీవల జరిగినది.

సభలో శ్రీయుతులు బోడా వెంకటరత్నం, చెనుమర్తి పాపారావు, బోడా సుబ్రహ్మణ్యం మేపరిషత్తు ప్రాధాన్యం గురించి మాట్లాడారు. శ్రీ శంకరమంచి సుబ్బారావు పరిషత్తు ఆదాయ వ్యయాలను సమర్పించారు. ఎండితులకు చల్లపల్లి జోగయ్య సత్రం ధర్మకర్తలు భోజన, వసతులను కలుగచేశారు.

మధ్యాహ్నం సభలో శ్రీయుతులు కొల్లూరి సోమేశ్వరశాస్త్రి, స్వామి స్వప్రకాశానంద, మొక్కపాటి భాస్కర సిద్ధాంతి వేదాల గురించి మాట్లాడారు. ఎండితసత్కారాలు జరిగాయి.

## ఆమదాలవలస సమితిలో మొక్కల పంపిణీ

ఆమదాలవలస, సెప్టెంబరు 2— అధికారోత్సత్తి కార్యక్రమంకింద 12 వేల మొక్కలు సమితి ప్రాంతంలోని పంచాయతీలకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ శ్రీ జి. వి. సత్యనారాయణ పంచిపెట్టారు.

పెదకొల్లివలస, కొమ్ముపలస, కోరిలం, కరకవలస, బొరగపేట, విజయరాంపురం గ్రామ పంచాయతీలకు ఈ మొక్కలు పంచిపెట్టారు. ఈ మొక్కల ఖరీదు ఆయా పంచాయతీలు భరించాయి.

ఆంధ్రజ్యోతి సెప్టెంబర్ 3, మంగళవారం 5 వ పేజీ

# దేశంలో సహకార ఉద్యమం ప్రగతి

## 1965-66 కాలంలో గణనీయంగా వున్నట్టు రిజర్వు బ్యాంకి నివేదికలో వెల్లడి

బొంబాయి, సెప్టెంబరు 1—

దేశంలో సహకారోద్యమం త్వరితగతిని అభివృద్ధి చెందుతున్నది. 1965-66 కాలంలో నాన్-క్రెడిట్ రంగంలో 1,32,173 సహకార సంఘాలున్నవి.

అంతకుముందు సంవత్సరంలో ఈ రంగంలో 1,26,219 సహకార సంఘాలు మాత్రమే వున్నవి. దేశంలో 1965-66 కాలానికి సహకారోద్యమానికి సంబంధించిన గణాంక వివరాలనుబట్టి ఈ విషయం తెలుస్తున్నది.

నేడు రిజర్వు బ్యాంకి ఈ గణాంక వివరాలను ప్రకటించింది.

చేనేత సహకార సంఘాలు (13,076) ఇతర పారిశ్రామిక సహకార సంఘాలు (95,089) కలిసి ఒక పెద్ద గ్రూపుగా కొనసాగుతున్నవి.

తరువాత ప్రాముఖ్యత వినియోగదారుల సంఘాలు (13,349), గృహనిర్మాణ సహకార సంఘాలు (11,778). పాలసరఫరా సంఘాలు (8,198) చెరకు సప్లయి సొసైటీలు (8,144). వ్యవసాయ సహకార సంఘాలు (7,295), మార్కెటింగ్ సొసైటీలు (3,375) మత్స్య పారిశ్రామికసహకార సంఘాలకు లభించింది.

అన్నిరకాల నాన్-క్రెడిట్ సహకార సంఘాల మొత్తం సభ్యత్వం 1965-66 కాలంలో 1,48 47,965నుండి 1,62,93,845కు హెచ్చింది వాటినిర్వహణ ధనం రు84.71 కోట్లనుంచి రు. 647.69 కోట్లకు హెచ్చింది. వాటి మొత్తం అమ్మకాలు రు. 1,303.74 కోట్ల మేరకు వున్నది. అంటే అంతకు క్రితం సంవత్సరం కంటే రు 284.92 కోట్ల మేరకు అమ్మకాలు హెచ్చినవి.

కోఆపరేటివ్ మార్కెటింగ్ వ్యవస్థలో, ఢిల్లీలో నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్, 21 స్టేట్‌మార్కెటింగ్ సొసైటీలు, 155 రీజినల్, సెంట్రల్ మార్కెటింగ్ సొసైటీలు, 3,198 ప్రైమరీ మార్కెటింగ్ సొసైటీలు వున్నవి.

ఈ ప్రైమరీ మార్కెటింగ్ సొసైటీలలో 2,729 జనరల్ సొసైటీలు కాగా, తక్కిన 469 సొసైటీలు ప్రత్తి, కొబ్బరి, పొగాకు, కూరగాయలు, పండు మొదలైన వస్తువుల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నవి.

## శ్రీ కోట పున్నయ్య రాజకీయ సేవలు

### ఖమ్మం సన్మాన సభలో ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, సెప్టెంబర్ 2— దక్షిణ ఆఫ్రికాలోని టీమ్ ఎట్టనంలో జరుగనున్న ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ సభకు భారతీయ ప్రతినిధివర్గంలో సభ్యులుగా రాజ్యసభ సభ్యులు శ్రీ కోట పున్నయ్య వెడుతున్న సందర్భంగానాస్థానిక జిల్లాపరిషత్తు కార్యాలయంలో పరిషత్తు చెయిర్మన్ శ్రీ జలగం కొండలరావు అధ్యక్షతన శ్రీ పున్నయ్యను సన్మానించారు.

తొలుత, శ్రీ వీరవెల్లి నరసింహారావు స్వాగతం పలికారు. పలుసంస్థలు, జిల్లా కాంగ్రెసు జిలాపరిషత్తు పట్టణధారల్ సేవక్ సమాజ్, వర్తకసంఘం, ఆరోయ కార్మిక సంఘం మండలకాంగ్రెసు కమిటీ, ఖమ్మం మునిసిపల్ కాంగ్రెసుపార్టీ, బంజరాసంఘం షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఎంప్లాయిస్ యూనియన్, పట్టణ హరిజన సంఘం, హరిజన హాస్టల్ విద్యార్థులు, గుట్టలబజారు హరిజనులు, తదితర సంఘాలవారు సన్మానపత్రాలను సమర్పించారు. శ్రీ కొలిపాక మధుసూదనరావు శ్రీ పున్నయ్య ప్రతిభను కీర్తిస్తూ పద్యాలను చదివారు.

ఇల్లెందు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ సుగ్గల సత్యనారాయణ, ఖమ్మం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ సామినేని ఉపేంద్రయ్య, పట్టణ మునిసిపల్ కౌన్సిలరు శ్రీ కతారి అప్పారావు, కౌన్సిలరు శ్రీ కోన ఎట్టాభిరామయ్య, శ్రీ పి. తిరుమలరావు, కొత్తగూడెం మజ్దూర్ సంఘం ప్రతినిధి శ్రీ ఛీమయ్య, శ్రీ దండాల కృష్ణమూర్తి, శ్రీ గంగాధరరావు, శ్రీ రాములు, శ్రీ కనకం సత్యనారాయణ తదితరులు శ్రీ పున్నయ్య సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.

రాజ్యసభ సభ్యులు శ్రీ కోట పున్నయ్య తమ సన్మానానికి సముచిత రీతిని సమాధాన మిచ్చారు.

సన్మాన సంఘం తరఫున శ్రీ కొండంరావు శ్రీ కోట పున్నయ్యకు పట్టును బహూకరించారు.

శ్రీ కాసు లక్ష్మీనరసయ్య ధన్యవాదాలను తెలిపారు.

## కరీంగరం జిల్లాలో ఉత్తమ పంచాయతీగా రాయికల్ ఎన్నిక

భీమదేవరపల్లి, సెప్టెంబరు 2— కరీంనగరం జిల్లా భీమదేవరపల్లి పంచాయతి సమితికి చెందిన రాయికల్ పంచాయతి 1967-68 కి జిల్లాలో తమ పంచాయతీగా ఎన్నికయినది.

ఈ పంచాయతిలో సర్పంచ్ శ్రీ తిండుల కంటి పెద నరసింహారెడ్డి అధ్యర్యాన 1967-68 లో నూటికి నూరుపాళ్ళు ఇంటి పన్నులను వసూలు చేశారు. గ్రామంలో పక్కటి బాటలను నిర్మించారు.

## అమెరికన్ పరిశీలక బృందం పర్యటన

### కర్నూలు జిల్లాలో

కర్నూలు, సెప్టెంబర్ 2— అరుగురు సభ్యులుగల అమెరికన్ యాత్రికులు మొన్నటిరో కర్నూలుజిల్లా పర్యటనను ముగించారు. దీనికి వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ టి. వి. రెడ్డి నాయకత్వం వహించారు.

కలెక్టర్ శ్రీ వి. కె. రావు ఈ సంఘాన్ని ఆహ్వానించి వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు జిల్లాలో గల వసతులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సలహాలు సేయవలసిందని అయన కోరారు.

ఈ అమెరికన్ పరిశీలక సంఘంవారు కలెక్టరుతో సమావేశం జరిపి వేరుసెనగ పంటకు పట్టే "రూట్ గ్రబ్" తెగులు నివారణ గురించి చర్చించిందని వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ మహీపందిరెడ్డి

## న్యూకూంబ్‌తో కృష్ణన్ ఓటమి

### అమెరికా పురుషుల సింగిల్ ఓపెన్ టెన్నిస్ పోటీలలో

న్యూయార్క్, సెప్టెంబరు 2— అమెరికా ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆస్ట్రేలియా అటగాడు జాన్ న్యూకూంబ్ భారతీయ ఆటగాడు రామనాథ కృష్ణన్‌ను ఓడించాడు.

ఈ పురుషుల సింగిల్స్ పోటీ రెండవ రౌండు మూడు సెట్లలోను 6-4 6-4 6-2 స్కోరు తేడాతో న్యూకూంబ్ రామనాథ కృష్ణన్‌ను ఓడించాడు.

### బారోలీ ఫుట్‌బాల్ పోటీలు ఈనెల 16 కు వాయిదా

గౌహతి, సెప్టెంబరు 2— ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా సలహాపై బార్డోలీ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలు సెప్టెంబరు 16 వరకు వాయిదా వేయబడినట్టు గౌహతి క్రీడాసంఘ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

పోటీలలో మొదటి సెమీఫైనల్స్ అట అనంతరం ఇటీవల జరిగిన అల్లరుల ఫలితంగా అసలు ఆటలపోటీలనే వాయిదా వేయడం జరిగింది. అసలు పోటీలు నాలుగవతేదీతో పూర్తికావలసి వుంది.

### మహారాష్ట్ర బ్యాట్‌మింటన్ ఛాంపియన్‌షిప్ ఫలితాలు

బొంబాయి, సెప్టెంబర్ 2 — మహారాష్ట్ర స్టేట్ బ్యాట్‌మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్‌లో ఆతుర్ ప్రేమనారాయణ్‌ను 15-11, 14-6 స్కోరుతో గౌతమ్ ఠాకర్ ఓడించాడు.

వీమన్ సింగిల్స్‌లో పూనాకు చెందిన రవియాంతీఫ్ శోభనామూర్తిని 9-11, 11-9 11-9 స్కోరుతో ఓడించి తన విజయమును నిలబెట్టుకున్నది.

పురుషుల డబుల్స్‌లో నందునట్కర్‌తో కలసి అజి గౌతమ్ కుమార్ 15-6, 16-5 స్కోరుతో నిరంజన్‌ను మనోహర్ బొప్పార్డర్‌ను ఓడించారు.

## ప్రపంచ తెలుగు మహాసభ

### నిర్వహణ ఖర్చులకు లాటరీ టిక్కెట్లు అమ్మకం

హైదరాబాద్, సెప్టెంబరు 2— త్వరలో జరుగనున్న ప్రపంచ తెలుగు మహాసభ నిర్వహణకై కావలసిన నిధుల సేకరణకు రెండు లక్షల రూపాయలు పలువగల ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి లాటరీ టిక్కెట్లను అమ్మాలని మహాసభ ప్రయత్నాల సంఘం మొన్న రాత్రి సమావేశమై నిర్ణయించింది.

ఈ సమావేశానికి ప్రయత్నాల సంఘం అధ్యక్షులు శ్రీ పి. ఎస్. ఆచార్య అధ్యక్షత వహించారు.

ప్రవాసాంధ్రుల ప్రణాళిక గల ఒక కరపత్రాన్ని వెలువరించడానికి ఈ సంఘం నిశ్చయించింది.

పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. శీలం, పుదుచ్చేరి ముఖ్యమంత్రికి ఈ మహాసభ ఏర్పాటు విషయంలో ఇచ్చిన మద్దతుకు ఈ సంఘం కృతజ్ఞతను వెలిబుచ్చింది.

## గెరిల్లా యుద్ధంపై ఫిల్ముల ప్రదర్శన

### కేరళ అసెంబ్లీలో శ్రీ నంబూద్రిపాద్ వెల్లడి

తిరువేంద్రం, సెప్టెంబర్ 2— కేరళలోని కొన్ని ప్రదేశాలలో నిర్వహించిన వీధి ప్రదర్శనలలో వియత్నాంలోని గెరిల్లా యుద్ధ నైపుణ్యాన్ని తెలియజేసే ఫిల్ములను ప్రదర్శించినట్టు మొన్న అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ప్రకటించారు.

ఈ ఫిల్ములను ఇండియాతో దౌత్య సంబంధాలు గల దేశాలు సప్లయి చేసినవని ఆయన చెప్పారు.

మార్క్సిస్టు వలంటీర్ల శిబిరాలలో ఇట్టి ఫిల్ములు ప్రదర్శిత మౌతున్నట్టు రెండు మలయాళం పత్రికలు ప్రకటించినవార్తలు ప్రభుత్వ దృష్టికి వచ్చినవా అని కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. సి. జార్జి అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ నంబూద్రిపాద్ ఈ విషయాన్ని వెల్లడించారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు వలంటీర్లకు శిక్షణగరపే దృష్టితో ఈ ఫిల్ములను ప్రదర్శిస్తున్నారన్న విషయం నిజమేనా? ఇట్టి ఫిల్ములను నిషేధించడానికి ప్రభుత్వం చర్యలను తీసికోనగలదా? అని కాంగ్రెసు ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. కరుణాకరన్ ప్రశ్నించారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టువలంటీర్లకు శిక్షణ ఇచ్చే ఉద్దేశంతో ఈ ఫిల్ములను ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణను ఖండిస్తూ, అది పచ్చి అబద్ధమని శ్రీ నంబూద్రిపాద్ అభివర్ణించారు.

విజయవాడలో గత శనివారంనాడు రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి శ్రీ కె. కె. షా

# "రాష్ట్రంలోని దుర్భిక్ష పరిస్థితులను ప్రభుత్వం అప్రమత్తతతో పరిశీలిస్తున్నది"

### రైతులకు కర్నూలులో మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, సెప్టెంబరు 2— కర్నూలు జిల్లాలోని కరవు పరిస్థితులను గురించి తెలుసుకోవడమే కాక, శాశ్వత కరవు నివారణకై ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి మొన్న కర్నూలు వంటాయతీ సమితి ప్రాంతంలోని ఉలవాల, గోకులపాడు తదితర గ్రామస్థులకు తెలియజేశారు.

కర్నూలుజిల్లాలో కడప-కర్నూలు కాల్వ కింద కొంతభాగంలోను తుంగభద్ర దిగువ కాల్వ కింద వినా మిగతా తాలూకాలో వంటలు పండలేదని, కర్నూలు తాలూకాలో రైతుకూలీలకు పనులను కల్పించకపోతే, వలసపోవలసివస్తుందని సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. రఘురామరెడ్డి శాసనసభ్యులు శ్రీ పి. రాజారత్నరావు మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డికి సమర్పించిన వినతిపత్రంలో తెలిపారు.

రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితిని ప్రభుత్వం అప్రమత్తతతో పరిశీలిస్తున్నదని, ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లనుంచి తాజా సమాచారాన్ని తెలుసుకుంటున్నదని, ముఖ్యమంత్రి, తాము కలసి కర్నూలు జిల్లాలో ఈ నెల రెండవ వారంలో పర్యటిస్తామని మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి వివరించారు

జిల్లాలోని కొన్ని తాలూకాలలో త్రాగడానికి నీరుకూడా లేదు.

బనగానపల్లి తాలూకాలో పశువులకు మేతకూడా దొరకడం లేదు.

### ముఖ్యమంత్రిదద్ద రాయబారం

కర్నూలు, సెప్టెంబరు 2— జిల్లాలో ఏర్పడిన దుర్భిక్ష పరిస్థితులవల్ల జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి, కర్నూలు, కోడుమూరు సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. రఘురామిరెడ్డి, శ్రీ కె. వేణుగోపాలరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డివద్దకు రాయబారం వెళ్ళి శాశ్వత కరవు నివారణకు ఆర్థిక సహాయాన్ని అభ్యర్థించారు.

కర్నూలుజిల్లాలో కరవు నివారణకు అవసరమైన చర్యలను తీసుకొంటామని, సెప్టెంబరు రెండవ వారంలో కర్నూలు జిల్లాలోని కొన్ని ముఖ్యమైన తాలూకాలను స్వయంగా చూస్తామని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వారికి తెలియచేశారు.

ఆలూరు తాలూకాలోని కొన్ని గ్రామాలలో త్రాగడానికి నీరు లేనందున ప్రజలు భయాందోళనలతో వలసపోయే పరిస్థితులు ఏర్పడుతున్నట్టు శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు.

### కోయిలకుంట్ల సమితి

కర్నూలు, సెప్టెంబరు 2— కర్నూలు జిల్లా కోయిలకుంట్ల పంచాయతీ సమితిలో వర్షాలు లేక ఇంతవరకు పైర్లువేయలేదని, వేసిన వేరుశనగకాయ ఎండిపోతున్నదని, వర్షాలు పడినప్పటికి లాభంలేదని సమితి అధ్యక్షులు శ్రీ ఏదాను నారాయణరెడ్డి వివరించారు.

కొలిమిగుండ్ల, ఆళుమళ్ళ, సంజామల సర్కిళ్లలో ఇంతవరకు విత్తనాలే వేయలేదని, కొన్ని గ్రామాలలో త్రాగడానికి కూడా నీరు లేదని, రైతు కూలీలకు పనులు లేనందున, పశువులకు మేత కొనలేనందున ప్రజలు తాలూకా వదలి వెళ్ళే పరిస్థితి ఏర్పడుతున్నదని శ్రీ నారాయణరెడ్డి ఆందోళనను వ్యక్తపరచారు.

తక్షణమే ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవలెనని, చౌక డిపోలను పెట్టి ఆహార ధాన్యాలను సరఫరా చేయవలెనని సంవత్సరం పాటు శిస్తులను వాయిదా వేయవలెనని శ్రీ నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

### ఆదిలాబాద్ జిల్లా అనావృష్టికి గురి

#### జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో కలెక్టరు సమీక్ష

ఆదిలాబాద్, సెప్టెంబరు 2— మొన్న ఇక్కడ జరిగిన జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో కలెక్టరు శ్రీ అల్లాయూర్ ఖాన్, జిల్లాలోని దుర్భిక్ష పరిస్థితుల గురించి వివరించారు.

గత 15 రోజులుగా జిల్లాలో ఎక్కడ ఒక్క చినుకుపడలేదని, పైర్లు ఎండిపోతున్నాయని ఆయన అన్నారు. సెప్టెంబరు మొదటివారంలో వర్షాలు కురిసినప్పటికి ఫలితం వుండదని, ఎక్కడ చూసినప్పటికి పీటలువారిన టూములు తప్ప పచ్చని పొలాలు కనబడడం లేదని ఆయన పేర్కొన్నారు.

చిన్నూరు, నిర్మూరు, లక్సెట్టిపేట, ఆసిఫాబాద్ తాలూకాలు మరీ దెబ్బతిన్నవని కలెక్టరు అన్నారు.

"కడెం రిజర్వాయర్‌లో పది రోజులకు సరిపోయే నీరుమాత్రమే వున్నది. వారం రోజులలోగా వర్షాలు లేనట్లయితే ఇది వట్టిపోయే ప్రమాదం వున్నది."

జిల్లాలోని దుర్భిక్ష పరిస్థితుల గురించి తాము ప్రభుత్వానికి తెలియజేశామని చెబుతూ కలెక్టరు ఇటీవల కలెక్టర్ల సమావేశం సందర్భంలో తాము ప్రణాళికా కార్యదర్శిని కలుసుకున్న ఫలితంగా జిల్లాకు సహాయక చర్యల నిమిత్తం అయిదు లక్షలు మంజూరు చేయబడ్డాయని పేర్కొన్నారు.

20 లక్షల విలువగల మైనర్ యిరిగేషన్ పథకాలు సిద్ధంగా వున్నాయని, నిధులు విడుదల కావడంతోనే అధికారులు కార్యక్రమాలు ప్రారంభిస్తారని ఆయన చెప్పారు.

### జిల్లా పరిషత్తు అధ్యక్షుని విజ్ఞప్తి

జిల్లాలోని చిన్నూర్, నిర్మల్, భానాపూర్, లక్సెట్టిపేట తాలూకాలలో పర్యటించి వచ్చిన జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ నారాయణరెడ్డి వర్షాభావంవల్ల ఆ తాలూకాలలో వ్యవసాయ కార్యక్రమాలు నిలచిపోయాయని, మధ్యతరగతి, కార్మిక తరగతి ప్రజల జీవితాలు దుర్భరంగా తయారయినాయని పేర్కొన్నారు.

50 లక్షల వ్యయంకాగల ఈ సహాయక పథకాన్ని తాము సిద్ధం చేశామని, ఈ పథకంలో మైనర్ యిరిగేషన్ కార్యక్రమాలకు, రోడ్లు నిర్మాణంవంటి వాటికి ప్రాధాన్యం యివ్వబడిందని ఆయన చెప్పారు. ఈ పథకం ప్రభుత్వానికి సమర్పించబడిందని, తాము త్వరలో ముఖ్యమంత్రి, రెవిన్యూ మంత్రులను కలుసుకొని దుర్భిక్ష పరిస్థితులను వివరించి యీ పథకాలను మంజూరు చేయించే ప్రయత్నాలు చేస్తామని శ్రీ నారాయణరెడ్డి ప్రకటించారు.

### పెక్కులి ప్రాంతంలో అనావృష్టి పరిస్థితి

సోంపేట, సెప్టెంబరు 2— పెక్కులి డివిజన్‌లోని ఇచ్ఛాపురం, సోంపేట, పెక్కులి, పాత పట్టణం తాలూకాలలో తీవ్ర కరవు పరిస్థితులెర్పడ్డాయి. శాసన మండలి సభ్యులు జనాబ్ అబ్దుల్ రహమాన్‌ఖాన్, జిల్లా కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎల్. ఎన్. పాణిగ్రాహి, సోంపేట తాలూకా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ ఎన్. వీరభద్రరావు దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటించి వచ్చారు.

ప్రాంతంలో అనావృష్టి ఫలితంగా 90 శాతం భూమిలో పైర్లు వేయలేదని వేసినప్పటికి ఎండి పోతున్నాయని, బావుల క్రింద వంటలు కూడా చెడిపోయాయని వారు పేర్కొన్నారు.

పేద, కార్మిక వర్గాలసహాయం నిమిత్తం యిరిగేషన్ రోడ్డు కార్యక్రమాలు ప్రారంభించాలని వారు కోరారు. రెండవ వంటకి విత్తనాలను సత్వరం సరఫరా అయేట్టు చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. తక్కావీ ఋణాలు, భూమిశిస్తు వసూళ్ళు నిలిపివేయాలని, చౌక డిపోలు తెరవాలని వారు కోరారు.

### విజయనగరం తాలూకాలో దుర్భిక్షం

విజయనగరం, సెప్టెంబర్ 2— విజయనగరం తాలూకాలో అనావృష్టి వలితంగా లక్ష ఎకరాలలో పది కొట్ల రూపాయల విలువగల పంటలు దెబ్బతిన్నట్టు జిల్లా రైతు కాంగ్రెసు సంఘం కన్వీనర్ శ్రీ తాడి సన్యాసినాయుడు, తాలూకా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణ ప్రకటిస్తున్నారు.

"త్రాగడానికి నీరులేదు. పశుగాసం కరవైంది. ధరలు ఆకాశంఅంటుతున్నాయి. విద్యుత్ కొరతవల్ల రైతులు చాల ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు ప్రారంభించాలి" అని ప్రకటనలో వారు పేర్కొన్నారు.

గ్రామాలలో చౌక డిపోలు తెరవాలని, తక్కావీ ఋణాలు మంజూరు చేయాలని, బావుల త్రవ్వకంవంటి సహాయక చర్యలను గైకొనాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### గూడ్స్ ప్రమాదం

హైదరాబాద్, సెప్టెంబర్ 2— సికిందరాబాదు మీటర్ గేజ్ సెక్షన్‌లో ఇండిల్వాయి-నిర్మల్లి మధ్య గూడ్స్ పట్టాలు తప్పిన కారణంగా రాకపోకలకు అంతరాయం కలిగింది.

# విపణి వీధి

### బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబర్ 2—

| | |
|---|---|
| వెండి 1 కిలోగ్రాము | 560-00 |
| 10 గ్రాములు | 5-70 |
| **కొబ్బరిరాయలు (1000)** | |
| విజయవాడలో | 380-00 |
| పాలకొల్లులో | 330-00 |
| అమలాపురంలో | 300-00 |
| **ధాన్యం (కొత్తవి)** | |
| అక్కుపట్లు | 52-00 |
| నెంబర్లు | 58-00 |
| **బియ్యం (కొత్తవి)** | |
| అక్కుపట్లు | 108-00 |
| నెంబర్లు | 120-00 |
| **అపరాలు** | |
| కందులు | 110-00 |
| మినుములు | 132-00 |
| పెసలు | 110-00 |
| శనగలు | 100-00 |
| వేరుశనగ నూనె | 374-20 |

### హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, సెప్టెంబర్ 2— శ్రీ కె. జయప్రకాష్ రావు అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా ఉన్నాయి. ఫోన్ : నెం. (43089)

(ధరలు 100 కె. జి. లకు)

| | |
|---|---|
| తెల్ల జొన్నలు | 95-00 105-00 |
| దప్పి జొన్నలు | 75-00 80-0 |
| పచ్చ జొన్నలు | 88-00 90- |
| పసుపు | 430-00 480-0 |
| కందులు | 118-00 120-00 |
| ఎర్ర కందులు | 105-00 110-00 |
| పెసలు | 105-00 110-00 |
| మినుములు | 130-0 135-00 |
| శనగలు | 98-00 100-00 |
| ఉలవలు (నల్లవి) | 75-00 80-00 |
| బెల్లం | 165-00 190-00 |
| తైదులు | 68-00 70-00 |
| మొక్క జొన్నలు | 72-00 75-00 |
| మిరపకాయలు | 180-00 250-00 |
| చింతపండు | 130-00 210-00 |
| ఉల్లిగడ్డలు | 66-00 70-00 |
| గోధుమలు (మర్‌బతి | 135-00 138-00 |
| మక్క గోధుమలు | 136-00 — |
| కనుములు | 80-00 91-00 |
| నువ్వులు | 170-00 200-00 |
| ఇలాతిపలుపులు. పెద్దవి | 192-00 195-00 |
| అముదాలు | 102-00 105-00 |
| వ్రత్తి గింజలు | 65-00 80-00 |
| పెద్ద కందిపప్పు | 165-00 170-00 |
| చిన్న కందిపప్పు | 155-00 160-00 |
| మినపప్పు | 180-00 185-00 |
| పెసరపప్పు | 160-00 162-00 |
| శనగపప్పు | 114-00 115-00 |
| నిరిశనగ పప్పు | 166-00 168-00 |
| దనియాలు | 145-00 150-00 |
| ఇలాతికాయ | 125-00 130-00 |
| ఇలాతికాయ పెద్దది (కొత్తది) | 65-00 70-00 |
| ఇలాతికాయ చిన్నది (కొత్తది) | 65-00 — |

## దక్షిణ రాష్ట్రాల హిందీ వ్యతిరేక మహాసభ

తిరువేంద్రం, సెప్టెంబర్ 2— భాషా సమస్యపై దక్షిణ రాష్ట్రాల ప్రతినిధుల సంయుక్త మహాసభను ఏర్పాటుచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో మైసూరు, మద్రాసు, ఆంధ్రప్రదేశ్‌లలో పర్యటన జరిపే నిమిత్తం ఇక్కడి నుంచి ఒక ప్రతినిధివర్గం మొన్న బయలుదేరి వెళ్ళింది. దానిలో అఖిల కేరళ హిందీ నామ్యాక్ ప్రతిఘటన సంఘం అధ్యక్షులు శ్రీ ఎం.ఎస్. పరమేశ్వరన్‌పిళ్లై, పలువురు కార్యదర్శి, అర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీ కె. పి. మాథ్యూ, శ్రీ జి. పి. మోహన్ చంద్రన్‌లు సభ్యులుగా వున్నారు.


సిజర్స్ ఆహ్వానము

పార్శ్వముఖాలు చూచి తారలపేర్లు చెప్పండి

గెలవండి

రు. 30,000

మొదటి బహుమానము రు. 19,000

రెండవ బహుమానము రు. 8,000

మూడవ బహుమానము రు. 3,000

మీరు చేయవలసినది ఇదే :

ఇక్కడ మీరు చూసే పది మంది పార్శ్వముఖాలు ప్రసిద్ధి పొందిన భారతీయ సినిమాతారలవి. ఇందులో ఐదుమంది బొంబాయిలో తీసే సినిమాలలో సాధారణంగా కనిపిస్తారు; నలుగురు ఎక్కువగా దక్షిణ హిందూదేశంలో తీసే సినిమాలలోనూ, ఒక్కరు మాత్రం తూర్పు హిందూదేశంలో తీసే సినిమాలలోనూ కనిపిస్తారు. "ఇచ్చట పేర్లను నింపండి" అని గుర్తు చేయబడిన చోటులో నం '1' కి ఎదురుగా చూపబడిన చోట నం. '1' గుర్తు చేయబడిన పార్శ్వముఖముగల తార పేరు వ్రాయండి. (ఉదాహరణకు : పార్శ్వముఖము నం. '1' సినిమాతార "విమి" అని మీ రనుకుంటే నం. '1' ఎదురుగా "వీమి" అని వ్రాయండి. ఈ విధముగా 1 మొదలు 10 వరకు గల ఖాళీలను అన్నింటినీ పూర్తి చేయండి. ఇట్లు పూర్తి చేసి, అడుగబడిన ఇతర వివరాలను అన్నింటిని నింపి, 5 (ఐదు) ఖాళీ సిజర్స్ సిగరెట్ల పెట్టెలను జతపరచండి. అప్పుడు ఎంట్రీఫారమ్ పూర్తిచేసినట్లే. ఇక దీనిని ఈ ప్రకటనలో క్రింద ఈయబడిన విలాసములలో దేనికైనను పోస్టుచేయవచ్చును.

ముఖ్య నిబంధనలు:

ఏ ఒక్క పోటీదారుడైననూ తాను పంపిన ఎంట్రీలతో నిమిత్తం లేకుండా ఎట్టి పరిస్థితులలోనైనసరే ఒకే బహుమానాన్ని పొందుటకు మాత్రమే అర్హుడు.

సరియైన జవాబులు వార్తా పత్రికలలో ప్రకటించబడును.

ఈ పోటీలో 18 సంవత్సరములకు పైబడిన భారతదేశములో నివసించుచుండిన ప్రతి భారతీయ పౌరుడు పాల్గొనవచ్చును.

సిగరెట్ పాకెట్‌లో లభించే ఎంట్రీ ఫారములలో పూర్తి వివరములు, నిబంధనలు ఉండును.



ముగింపు తేదీ సెప్టెంబరు 30, 1968

ఈ పోటీ సిజర్స్ సిగరెట్లు తయారుచేయువారిచే ప్రోత్సాహింపబడినది.

ఇక్కడ కత్తిరించండి

దీనిని ఎంట్రీఫారమ్‌గా వుపయోగించండి

| | |
|---|---|
| 1. | 6. |
| 2. | 7. |
| 3. | 8. |
| 4. | 9. |
| 5. | 10. |

మీ ఎంట్రీలను 'సిజర్స్ పోటీ' అని వ్రాసి క్రింద సూచించిన ది ఇంపీరియల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆఫీసులకు పోస్టు ద్వారాగాని మరే విధముగాగాని అందచేయండి.

పోస్టు బ్యాగ్ 5029, మద్రాసు-1. పోస్టు బాక్సు 12, విశాఖపట్నం-1 పోస్టు బాక్సు 1620, కోయంబత్తూరు-18.

దయచేసి అచ్చు అక్షరములలో వ్రాయండి

పేరు .....

విలాసము .....

.....

.....

వయస్సు ..... వృత్తి .....



నేడే చూడండి!

యస్.ఎ.ఆర్. పిక్చర్స్

బాంధవ్యాలు

కథ-మాటలు: యస్.వి.రంగారావు

పూర్ణారిలీజ్

ఈ దిగువ కేంద్రములలో విజయవంతముగా ప్రదర్శింపబడుచున్నది.

| | | |
|---|---|---|
| విజయవాడ | — | శ్రీ సరస్వతి |
| విశాఖపట్నం | — | అలంకార్ |
| విజయనగరం | — | శ్రీకృష్ణా సినిమా |
| రాజమండ్రి | — | మినర్వా |
| నెల్లూరు | — | కనకమహల్ |
| గుంటూరు | — | రాధాకృష్ణ |
| తెనాలి | — | రత్నా టాకీస్ |
| భీమవరం | — | శ్రీనివాసమహల్ |

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Narla Venkateswara Rao,